మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 13 - మార్చి - 2026 : పేజీలు 12

## గుత్తి కోట ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి



జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**అనంతపురం,కలెక్టరేట్ మార్చి12 మనంన్యూస్ :**
గుత్తి కోట ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు త్వరితగతిన ఈ నెల 14, 15వ తేదీలలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం గుత్తి కోట ఉత్సవాలు - 2026 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15వ తేదీలైన శనివారం, ఆదివారంలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహిస్తుండగా, ఏ ఒక్క చిన్న సమస్య రాకుండా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఉత్సవాల కోసం ఒక్కరోజు మాత్రమే సమయం ఉందని, అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ఫుట్ బాల్ గ్రౌండ్‌లో

మిగతా 2లో

### ప్రపంచం మొత్తం రాయలసీమ వైపు చూసేలా

# హార్టికల్చర్ హబ్ ఉంటుంది



- ఇది రాయలసీమపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రేమ
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- 35 మందికి రూ.30లక్షల 92వేలరూపాయల చెక్కులు పంపిణీ

**అనంతపురం, మార్చి 12 మనంన్యూస్ ప్రతినిధి :**

ప్రపంచం మొత్తం రాయలసీమ వైపు చూసే విధంగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చబోతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 26వ విడుతలో భాగంగా మొత్తం 35 మందికి 30 లక్షల 92వేల రూపాయలు విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధటీడీపీనాయకులు,లబ్ధిదారులుపాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎంతో పాటు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇప్పటివరకు అర్బన్ నియోజకవర్గంలోనే ఐదున్నర కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించామన్నారు. ఇందులో సగానికి పైగా మైనార్టీలకు సాయం అందిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ కూడా పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి ఎంత ఖర్చైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా అనంతపురం జిల్లాకు అత్యంత కీలకమైన హంద్రీనీవా కాలువను రికార్డ్ సమయంలో వెడల్పు చేసి శ్రీశైలం నుంచి ఈసారి 50 టీఎంసీల నీటిని తీసుకున్నామన్నారు. ముఖ్యంగా రాయలసీమను ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా లక్ష కోట్లతో గ్లోబల్ హార్టీకల్చర్ హబ్ గా మార్చబోతున్నారన్నారు. ఇది రాయలసీమపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోపెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని లక్షలాది మందికి ఉద్యోగ,ఉపాధిఅవకాశాలు కల్పిస్తున్నట్లుచెప్పారు. అర్బన్‌నియోజకవర్గంలోఇప్పటికే130కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇటీవల అసెంబ్లీలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మరింత నిధులకు ఆమోదం లభించిందన్నారు. త్వరలోనే ఈ పనులు కూడా చేపడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీ నరసింహులు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాయగూరల శ్రీధర్, గోపాల్ గౌడ్, టిడిపి జిల్లా కార్యదర్శి కంఠాదేవి టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడండి



**అధికారులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాలు**

**రాయదుర్గం మార్చి 12 మనం న్యూస్:**
వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల ఇంజనీర్లు, అధికారులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారంసాయంత్రం గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఎంపీడీవోలు, మున్సిపల్, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో ముందస్తు ప్రణా ళికతో మంచి నీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పల్లెల్లో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. అలాగే రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లతో పాటు శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం సిబ్బందితో సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి తాగునీటి పరిస్థితిపై సమీక్షించుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉందో ముందే గుర్తించి అవసరమైన పనులు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల బోర్ల మరమ్మతు, కొత్త బోర్ల ఏర్పాటు, మోటర్ల కొనుగోలుకు రూ.93 లక్షలు

మిగతా 2లో



# ప్రజాసంక్షేమమే పరమావధిగా అడుగులు

**అనంతపురంలో ఘనంగా వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం**



- ✦ వైఎస్ఆర్‌సీపీ ప్రస్థానం ఎంతో ప్రత్యేకం
- ✦ వైఎస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యం
- ✦ ప్రజారంజకంగా వైసీపీ ఐదేళ్ల పాలన
- ✦ కూటమి పాలనలో విజృంభిస్తున్న దౌర్జన్యపరులు
- ✦ దుష్ట, దౌర్జన్య ప్రభుత్వంపై పోరాటాలు చేద్దాం
- ✦ వైసీపీ ఆవిర్భావ వేడుకల్లో అనంతవెంకటరామిరెడ్డి



**అనంతపురం,మార్చి 12 మనంన్యూస్ :**
అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసంక్షేమమే పరమావధిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అంతకుముందు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ఆర్ మరణం తర్వాత ఏర్పడిన

మిగతా 2లో

## బాలుడి హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష.. జరిమానాలు

- జిల్లా కోర్టు సంచల తీర్పు వెలువరింపు
- దర్యాప్తు అధికారులు, పి.పిలను అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం. మార్చి 12 మనం న్యూస్ ప్రతినిధి :**
కళ్యాణదుర్గంలో 2022 ఏప్రిల్ 6న జరిగిన ఓ బాలుడి హత్యకేసులో ముగ్గురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షను విధించారు. యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. సెట్టూరు మండలం తిప్పనపల్లికి చెందిన గొల్ల చిత్తప్ప,గొల్ల ఈరన్న,మురు కుందప్పలకు గురువారం జిల్లా కోర్టు యావజ్జివ కారాగార శిక్షను విధించింది. తిప్పనపల్లికి చెందిన సన్న ఈరన్న, చిత్తప్పలు స్వయాన అన్నదమ్ములు. వీరికి భూ తగాదాలు ఉన్నాయి. ఈక్రమంలో 2022 ఏప్రిల్ 6 మధ్యాహ్నం 02.30 గంటల

మిగతా 2లో



## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడండి

అవసరం అవుతుందని అధికారులు ప్రతిపాదించారు. రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో మరో రూ.55 లక్షలు అవసరమని మున్సిపల్ అధికారులు నివేదించారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలో 114 జనావాసాలకు తాగునీరు అందిస్తున్న శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం నిర్వహణపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. నిర్వహణకు ఎంత నిధులు అవసరమో అంచనా వేసి రెండు, మూడు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, డీ.ఈ. సురేష్, ఆర్.డబ్ల్యూ.ఎస్, డి.ఈ. రామారావు, అయిదు మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే పరమావధిగా అడుగులు



ప్రత్యేక పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలు కొనసాగించాలన్న ఆకాంక్షతో పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో వైసీపీ అడుగులు వేసిందని తెలిపారు. ప్రతిపక్ష నేతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వైఎస్ జగన్ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి జనంతో మమేకమై వారి కష్టాలు తెలుసుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే ఐదేళ్లలో ప్రజారంజక పాలన అందించారని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా ఎక్కడా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా వైసీపీకి 45 శాతం ఓట్లు వచ్చాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని చెప్పారు. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నా కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అక్రమ కేసులు పెట్టినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడడం లేదన్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగాఉంటుందన్నవారందరికీ అభినందలు తెలియ జేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెడుతున్నారని, దౌర్జన్యపరులు విజృంభిస్తున్నారని విమర్శించారు. అనంతపురం వంటి ప్రాంతంలో ప్రజాప్రతినిధుల అవినీతి పెరిగిపోయిం దన్నారు. ఎవరి ఆస్తులు ఎప్పుడు లాక్కుంటారోనన్న భయం ప్రజల్లో ఉందన్నారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్దామన్నారు. దుష్ట, దౌర్జన్య ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## గుత్తి కోట ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

వెన్యూ, స్టాల్స్ రేపటిలోగా సిద్ధం కావాలన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీకి సంబంధించి అప్రోచ్ రోడ్లలో బిటి ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని, గ్రౌండ్ శుభ్రం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు సూచించారు. స్టాల్స్, పార్కింగ్ వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఏ సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు. విఐపి, జనరల్ పార్కింగ్, శానిటేషన్, జంగిల్ క్లియరెన్స్ జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. స్టేజీ ఏర్పాటు పూర్తి చేయాలని, కల్చరల్ కార్యక్రమాలు సిద్ధం చేయాలన్నారు. ఎగ్జిబిషన్, స్టాల్స్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేపట్టాలని, ఏర్పాట్లు అన్ని సరిగా ఉన్నాయా లేదా ముందుగానే చూసుకోవాలన్నారు. పబ్లిక్ మొబిలైజేషన్ చేపట్టాలని, ఉత్సవాలకు సంబంధించి గ్రామాల్లో టాంటాం వేయించాలని, అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హెరిటేజ్ వాక్ కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. గుత్తి కోట వారసత్వం గురించి అందరికీ తెలిసేలా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. అయా శాఖల అధికారులు సమన్వయంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో గుత్తి కోట ఉత్సవాలపై విద్యార్థులకు కాంపిటీషన్లను నిర్వహించాలన్నారు. వెన్యూ వద్ద, పార్కింగ్ వద్ద సెక్యూరిటీ, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎక్కువమంది ప్రజలు వచ్చే అవకాశం ఉండడంతో జాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేయాలని,108వాహనాలనుఅందుబాటులో ఉంచాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు ఆర్డీవో ఆర్బిఎస్కే.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష.. జరిమానాలు

సమయంలో సన్న ఈరన్న కుమారుడు విష్ణువర్ధన్ (11) తన చిన్నాన్న గొల్ల చిత్తప్ప తోటలోకి నీళ్లు తాగడానికి వెళ్లాడు. అక్కడ ఒక మామిడిపండు, వేరుశనగ కాయలు తీసుకున్న విషయంపై చిత్తప్ప బాలుడిని తన తోటలోకి ఎందుకు వచ్చావని ప్రశ్నించాడు. దీనికి బాలుడు "ఈ తోటలో నాకు కూడా హక్కు ఉందని చెప్పడంతో కోపోద్రిక్తుడైన చిత్తప్ప, బాలుడి తాత గొల్ల ఈరన్న, మామ మురుకుందప్పలు కలిసి బాలుడిపై దాడి చేసారు. అంతేకాక అక్కడే ఉన్నతాడుతో బాలుడి మెడకు బిగించి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని టార్పాలిన్ పట్టలో చుట్టి గడ్డివాములో దాచిపెట్టి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ ఘటనపై బాలుడి తండ్రి సన్న ఈరన్న శెట్టూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై యువరాజు కేసు నమోదు చేశారు.ఈ కేసును కళ్యాణ దుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసులు దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలుచేశారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా కోర్టు మానిటరింగ్ సిస్టం ద్వారా కేసును సమర్థ వంతంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలో కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ విజయభాస్కర్ గౌడ్, కళ్యాణ దుర్గం రూరల్ సర్కిల్ సిఐ నీలకంఠేశ్వర్ ల పర్యవేక్షణలో కేసు విచారణ జరిగింది.ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వనమాల సుబ్బలక్ష్మి కేసును వాదించారు. విచారణ అనం తరం జిల్లా జడ్జి ఈ. భీమారావు గురువారం తుది తీర్పును వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురికి జీవిత ఖైదుతో పాటు జరిమానాలు విధించారు. మొదటి ముద్దాయికి రూ.25 వేలు,రెండవ ముద్దాయికి రూ.50వేలు,మూడవ ముద్దాయికి రూ.10వేలు జరిమానాలు విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో మూడు నెలల శిక్షను అనుభవించాలని కోర్టు ఆదేశించింది.ఈ కేసులో సాక్షులను కోర్టులో సకాలంలో హాజరు పరచడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు మానిటరింగ్ సిస్టం జిల్లా లైజన్ ఆఫీసర్ వై. మారెన్న, జిల్లా కోర్టు ఏ.ఎస్.ఐ మల్లి రెడ్డి, కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు కృష్ణమోహన్, రామ మోహన్, కుళ్లాయి స్వామి లను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు.

## కృత్రిమ మేధస్సు: ఉద్యోగాల కోతనా..అవకాశాల కోటనా..?



**గార్లదిన్నె మార్చు 12 మనం న్యూస్ :** నిన్నటి వరకు యంత్రం మనిషి చేతిలో కేవలం ఒక సాధనం. కానీ నేడు, అది మనిషి మేధస్సుకే సవాల్ విసురుతోంది. నాలుగో పారిశ్రామిక విప్లవ ముంగిట నిలబడ్డ ప్రపంచానికి ఇప్పుడు 'కృత్రిమ మేధ' ఒక దిక్సూచిలా కనిపిస్తోంది. బ్యాంకింగ్ భద్రత నుంచి ప్రాణాంతక వ్యాధుల గుర్తింపు వరకు ఏఐ అడుగుజాడలు సర్వత్రా విస్తరించాయి. అయితే, ఈ అద్భుత ప్రగతి వెనుక 'ఉద్యోగాల కోత' అనే అంధకారం సామాన్యుడిని ఆందోళనకు గురి చేస్తోంది. ఇది ఉపాధిని కబళించే రక్కసా? లేక మానవ పరిణామానికి కొత్త ఊపిరి పోసే విప్లవమా? యంత్రం మేధావి అయితే.. మనిషి మనుగడ ఏమిటినేడు మేధస్సు అనేది కేవలం మనిషి సొత్తు మాత్రమే కాదు. అనంతమైన సమాచారాన్ని రెప్పపాటులో విశ్లేషించడం, విసుగు విరామం లేకుండా సంక్లిష్టమైన పనులను పూర్తి చేయడం కృత్రిమ మేధ ప్రత్యేకత. అయితే, యంత్రం ఆలోచించడం మొదలుపెట్టిన చోట.. మనిషి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోందా? ఆటోమేషన్ వేగం వెనుక సామాన్యుడి ఉపాధి వేదన దాగి ఉందా? అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఆటోమేషన్: వేగం వెనుక ఉన్న ఆవేదనపరిశ్రమల్లో ఆటోమేషన్ విప్లవం వల్ల ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది కానీ, ఇదే సాంకేతికత అనేక రంగాల్లో మానవ వనరుల ప్రాధాన్యతను తగ్గించేస్తోంది. నిన్నటి వరకు మనుషులు చేసిన పనులను నేడు అల్గారిథమ్‌లు భర్తీ చేస్తున్నాయి. ముఖ్యంగా డేటా మేనేజ్‌మెంట్, కస్టమర్ సర్వీస్, అడ్మినిస్ట్రేషన్ వంటి రంగాల్లో చాట్‌బాట్‌లు, సాఫ్ట్‌వేర్‌లు మనుషుల కంటే వేగంగా పనిచేస్తూ ఉద్యోగాలకు గండి కొడుతున్నాయి. చరిత్ర పాఠం: విధ్వంసం కాదు.. వికాసం!చరిత్ర పుటలను తిరగేస్తే, ఏ కొత్త సాంకేతికత వచ్చినా తొలత భయాందోళనలు వ్యక్తమవ్వడం సహజం. పారిశ్రామిక విప్లవం వచ్చినప్పుడు చేతివృత్తుల వారు కుదేలవుతారని భయపడ్డారు. కంప్యూటర్ల రాకతో టైపిస్టుల ఉపాధి పోతుందని ఆందోళన చెందారు. కానీ కాలక్రమేణా ఆ టెక్నాలజీలే పాత ఉద్యోగాల కంటే వేల రెట్లు ఎక్కువ నూతన అవకాశాలను సృష్టించాయి. 'ఏఐ' విషయంలోనూ ఇప్పుడుసరిగ్గాఅదేపరిణామంసంభవించ బోతోంది. సాంకేతికత ఉద్యోగాల స్వభావాన్ని మారుస్తుందే తప్ప, మానవ సృజనాత్మకతను ఎప్పటికీ భర్తీ చేయలేదు.నైపుణ్యాల యుగం మొదలైంది రేపటి ప్రపంచంలో కేవలం గోడలకు తగిలించుకునే 'సర్టిఫికేట్లు' ఉపాధికి హామీ ఇవ్వలేవు. యంత్రం అందుకోలేని సృజనాత్మకత, భావోద్వేగ మేధస్సు , సంక్లిష్ట సమస్య పరిష్కార నైపుణ్యాలే రేపటి కెరీర్‌కు రక్షణ కవచాలు.ప్రభు త్వాల కర్తవ్యం : పాతకాలపు సిలబస్‌తో ఆధునిక యుగపు సవాళ్లను ఎదుర్కోవడం అసాధ్యం. పాఠశాలస్థాయి నుంచేకోడింగ్‌సాంకేతిక పరిజ్ఞానాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి. యువతకు భారీ ఎత్తున 'రీ-స్కిల్లింగ్' కార్యక్రమాలను చేపట్టాలి.మార్పుకు సిద్ధమవడమే మార్గంకృత్రిమ మేధస్సు అనేది మనిషిని భయపెట్టే శత్రువు కాదు, అది మానవాళి చేతికి అందిన ఒక అత్యంత శక్తివంతమైన ఆయుధం. మనిషికి ఇది తోడుగా ఉండాలేతప్ప, సాటిగామారకూడదు. యంత్రంమ నిషిస్థానాన్నిఆక్రమించదు.. కానీ, ఏఐని ఆయుధంగా మలచుకున్న మనిషి, మారుతున్న కాలంతో పాటు మారని మనిషిని వెనక్కి నెట్టేస్తాడు. అందుకే భయాన్ని వదిలేద్దాం.. కొత్త నైపుణ్యాలతో భవిష్యత్తును జయిద్దాం

**జి. అజయ్ కుమార్**



## వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించండి..వైద్యులు శ్రీలక్ష్మి

**బొమ్మనహాల్ మార్చి 12 మనం న్యూస్ :** మండలం లోని ఉంతకల్ గ్రామం లోని ప్రభుత్వ హై స్కూల్ ను వైద్యులు చల్లా శ్రీలక్ష్మి వైద్యధికారి ఆకస్మికంగా సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మెను ప్రకారం చేసిన మధ్యాహ్న భోజన పథకం ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం మొదటి దశలోనే ఎండలు విపరీతంగా వస్తున్నాయి కావున వడదెబ్బ కు గురికాకుండా మధ్యాహ్న సమయంలో ఎండలకు తిరగ రాదని ఉదయం 11 గంటలకే గమ్యానికి చేరుకోవాలని, ప్రస్తుతం ఎండలు ఎక్కువున్నాయి చేమటరుపంలో శరీరంలోఉన్న నీరంతా అవిరయ్యి వడదెబ్బ తగిలిప్రాణాపాయపరిస్థితి ఏర్పడుతుంది, వేసవి కాలంలో నీరు ఎక్కువగా తాగాలని ఎండకు బయటికి పోవలసి వస్తె తలమీద తెల్లని దుస్తులుగాని, తెల్లని గొడుగు తెల్లని టోపీ వాడాలని, అలాగే వడ దెబ్బ తగిలితే ప్రథమ చికిత్సలో బాగంగా అపస్మారక స్థితిలో వున్న వ్యక్తిని నీడకు తీసుకొచ్చి బట్టలు వదులు చేసి, గాలి తగిలేలా చేసి ఓ ర్ స్ ద్రావణం తాపాలని ఓ ర్ స్ అందుబాటులో లేకపోతే, ఓర్టీ మన ఇంట్లోనే ఎలా తయారు చేసుకోవాలని తెగ సూచనలలో అందించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుడు గంగిరెడ్డికమ్యూనిటీహెల్త్ఆఫీసరుయన్ ఈశ్వరయ్య, మలేరియా అధికారి భీమా సూపర్ వైజర్ రుక్మిణి, మిడ్లేవెల్ హెల్త్ ప్రొవైడర్ అఖిల, ఏ ఎన్ మ్‌సర్మామ్‌బీఆశకార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 16వ వైఎస్ఆర్ ఆవిర్భావ దినోత్సవం



**నార్పల మార్చి 12 మనంన్యూస్ :** మండలం సుల్తాన్‌పేట లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా స్థానిక కాలనీ కమిటీ సభ్యులు విగ్రహాన్ని శుభ్రపరచి అలంకరించి పూలమాలలు వేసి స్మరిం చుకు న్నారు. విగ్రహాన్ని అందంగా ముస్తాబు చేసే కార్యక్రమంలో పుచ్చకాయల రాజారెడ్డి ప్రత్యేకంగా ముందుండి పాల్గొన్నారు.పార్టీ పట్ల అభిమానంతో స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న ఆయనలాంటి కార్యకర్తలను పార్టీ గుర్తించి ప్రోత్సహించాలని స్థానిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు,పార్టీ కార్యకర్తలు పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన సంక్షేమ మార్గంలోనే ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.

# బసవతారకం ఆసుపత్రి సేవల్ని క్షేత్రస్థాయికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే బాలక్రిష్ణదే





- క్యాన్సర్ బాధితులకు వారు అందిస్తున్నసేవలు వెలకట్టలేనివి
- పాపంపేటలో బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం
- అవసరమైన వారికి ఉచితంగా చికిత్సలు అందిస్తారన్న శ్రీరామ్

**ధర్మవరం అర్బన్ మార్చి 12 మనంన్యూస్ :** హైదరాబాద్ కేంద్రంగా ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సేవల్ని క్షేత్రస్థాయికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణదేనని ధర్మవరం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో బసవ తారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన మరియు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యులు డా.రవి శంకర్, డా.జ్యోతి, డా.మన్విత, డా.ప్రభాకర్ ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. క్యాంప్‌మేనేజర్‌లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాపంపేటలోవందలాదిమందికి ఎక్స్-రేచెస్ట్, అల్ట్రాసౌండ్, అబ్డోమెన్, అల్ట్రాసౌండ్ నెక్, మమ్మోగ్రఫీ, పాప్స్మెర్ వంటి అత్యాధునిక పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సందర్శించారు. వైద్యులతో మాట్లాడి ఈ ప్రాంతంలో ప్రజలకు ప్రాథమికంగా నిర్ధారించిన పరీక్షల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయంకరమైన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఎంతోమందిప్రాణాలుకాపాడినఆసుపత్రి బసవతారకం అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ ఎంతో మంచి ఉద్దేశ్యంతో స్థాపించిన ఈ ఆసుపత్రిని వంద రెట్లు పైకితీసుకెళ్లిన ఘనతఎమ్మెల్యే బాలక్రిష్ణకే దక్కుతుందన్నారు. ఓవైపురాజకీ యాలు,ఇంకో వైపుసినిమాలతోబిజీగాఉన్నప్పటికీ..ఆయన క్యాన్సర్ ఆసుపత్రికి తగిన సయమాన్ని కేటాయిస్తూ..ఎంతో మందికి సేవలందిస్తున్నారన్నారు. ఇక్కడ స్క్రీనింగ్ క్యాన్సర్‌నిర్ధారణ అయిన వారికి హైదరాబాద్ లోని ఆసుపత్రిలోచికిత్సలుఅందిస్తారనిశ్రీరామ్ అన్నారు...



# విద్యతోనే ఏదైనా సాధ్యం

- డాక్టర్ నిర్మల మురళి



**అనంతపురం, మార్చి 12 మనంన్యూస్ :** విద్యతోనే ఏదైనా సాధ్యమవుతుందని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి తెలిపారు. హెచ్ ఎల్ సి కాలనీలోని పుల్లలరేవు ఆదినారాయణ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఉన్న 38 మంది విద్యార్థులకు గురువారం ఆమె అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మల మురళి మాట్లాడుతూ.. విద్య విలువలు తెలుసుకొని విద్యలో రాణించాలన్నారు. విద్య మన చెంత ఉన్నప్పుడే సమాజంలో మనకంటూ గుర్తింపు ఉంటుందని విద్యార్థులకు వివరించారు. మనం ఎంత పేదరికంలో ఉన్న విద్యను సాధించగలిగితే ఎంతో మంది పేదలకు అండగా నిలవడానికి విద్య సహాయపడుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచి తల్లిదండ్రులను గౌరవించిసమాజంలోజరుగుతున్నఅంశాలనుతెలుసుకొనివాటికి అనుగుణంగా మసలుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. లక్ష్య సాధనలో ఎటువంటి కష్టనష్టాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా పోరాడి గెలవాలన్నారు. ఎన్ని అపజయాలు చూసిన విజయం సాధించే వరకు ప్రయత్నం చేయాలని, అలాగే విలువలతో కూడిన నాణ్యమైన విద్యను ఇష్టంతో అభ్యసించి సంస్కారవంతమైన విద్యార్థులుగా, జీవితంలో ఇతరులపై ఆధారపడకుండా జీవించగలిగేలా మీరు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి జగదీశ్వర ప్రసాద్, ఆవాసం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హారన్ కొడతావారా... అంటూ ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి





**ధర్మవరం అర్బన్ మార్చి 12 మనంన్యూస్ :** శవాన్ని ఖననం చేసేటందుకు తీసుకెళ్తుంటే హారన్ కొడతావారా అంటూ ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఖాజావుద్దీన్ మహిళా కండక్టర్ గీతాంజలిపై గురువారం దాడి చేశారు. వివరాల్లోకెళ్తే...శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండలం గొట్లూరు గ్రామ సమీపన స్మశానానికి ఖననంచేయడానికితీసుకెళ్తున్న సమయములో ధర్మవరం నుంచి అనంతపురం వెళుతున్న ఆర్టీసీబస్సు డ్రైవర్‌హారన్‌కొట్టడంతోఘర్షణ వాతావరణం నెలకొంది. వెంటనే బస్సు డ్రైవర్, కండక్టర్ పై దాడికి దిగారు. బస్సు డ్రైవర్ వద్ద ఉన్నఅద్దాలను ధ్వంసంచేసి రక్త గాయాలు చేశారు. వెంటనే వారిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. డ్రైవర్, కండక్టర్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు గ్రామీణపోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.





# నేడు ప్రజా వేదిక బహిరంగ సభ..

**ధర్మవరం అర్బన్ మార్చి12, మనంన్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 01.04.2024 నుండి 31.03.2025 మధ్య కాలంలో ధర్మవరం మండలంలో జరిగిన వివిధ పనులకు 12.01.2026 నుండి 02.03.2026 వరకు సామాజిక తనిఖీ బృందములు అన్ని గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ బృందములచే 19వ విడత రూ. 14 కోట్లు పనులకు సంబంధించి తనిఖీ నిర్వహించిన పనులపై ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అధికారి వెంకటేష్ ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రెగ్యులర్ గా జరిగిన పనులతో పాటు కన్వేర్జెన్స్ డిపార్ట్మెంట్ పనులు సంబంధించిన తనిఖీ పూర్తి అయినది తదుపరి మండల ప్రజా పరిషత్ కార్యా లయంఆవరణమునధర్మవరంయందు బహిరంగ సమావేశమును 13.03. 2026 ఉదయం 10 గం!!లకు ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశము నందు సామాజిక తనిఖీ ద్వారా గుర్తించిన అంశాల పై చర్చించడం జరుగు తుంది.కావున సదరు ప్రజా వేదిక బహిరంగ సభకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, గ్రామ పందాయతీ సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయితీ అభివృద్ధి అధికారి మరియు వెలుగు,పందాయితీ ఇంజనీరింగ్ శాఖ ఆర్. డబ్ల్యు. యస్ ఇంజనీర్ సిబ్బంది, ఎస్ఎస్ఏఈ హాజరు కావాలని ఆయన తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ



**బెలుగుప్ప మార్చి 12 మనంన్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెళుగుప్ప నందు పదవ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ నిర్వహించారు ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. పూజ తర్వాత విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు సందేశాన్ని ఇవ్వడం జరిగింది ప్రధానోపాధ్యాయులు యం వెంకట ప్రసాద్ గారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షలు బాగా రాసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో విజయవంతంగా రాణించాలంటే విద్యార్థులందరూ సహనం, త్యాగం, ధైర్యం ,కృషి ,పట్టుదల కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జీవితంలో రాణించాలని విద్యార్థులను ఉపాధ్యాయులు ఆశీర్వదిం చారు ఈ కార్యక్రమంలో బెలుగుప్ప ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు స్వర్ణలత, శ్రీనివాసులు, నాగరాజు, సంజీవ్ కుమార్, రామ్మూర్తి, వెంకట్ నారాయణ , గోవిందరెడ్డి ఉమా ప్రసన్న, , సుచరిత, జయలక్ష్మి తదితరులు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు

# పరీక్షా కేంద్రాల్లో అన్ని సదుపాయాలు ఉండాలి



**ధర్మవరం అర్బన్, మార్చి 12, మనంన్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సూచించారు. ధర్మవరం పట్టణంలోని కొత్తపేట రామ్‌నగర్ ప్రాంతంలో ఉన్న పురపాలక సంఘ బాలికోన్నత పాఠశాల, ఎస్.పి.సి.ఎస్. మున్సిపల్ హై స్కూల్, జి.వి.ఇ. బాలికోన్నత పాఠశాలలను పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఈ పరీక్షా కేంద్రాల్ని ప్రత్యక్షంగా సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని పాఠశాలల సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా పరీక్షా గదుల్లో సరైన కూర్చునే ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, మరుగుదొడ్ల సౌకర్యాలు వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పరీక్షా కేంద్ర పరిసరాల్లో క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పరీక్షల రోజుల్లో ఎలాంటి గందరగోళం లేకుండా భద్రతా ఏర్పాట్లు కూడా ఉండేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా కళా జ్యోతి సర్కిల్‌లోని జి.వి.ఇ. బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో హరీష్ బాబు కలిసి భోజనం చేసి వారి పరిస్థితులను, చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతోస్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వారికి ధైర్యం, ఉత్సాహం కలిగించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ...., పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమైన మైలురాయిగా ఉంటాయని, అందుకే విద్యార్థులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. అలాగే తల్లిదండ్రులు కూడావిద్యార్థులను ఉత్సాహపరచి వారికి మానసిక ధైర్యం కలిగించాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి విజయవంతంగా పరీక్షలు పూర్తి చేసి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ధర్మవరం పట్టణానికి గౌరవం తీసుకురావాలని హరీష్ బాబు ఆకాంక్షించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెడ్మాస్టర్లు, పాఠశాల సిబ్బంది, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, అశ్వత్ నారాయణ, బోయ వేణు, మదన్, తదితరులు పాల్గొన్నారు.



# విరాళం అందించిన దాసరి వెంకటరమణ

**శింగనమల మార్చి 12 మనంన్యూస్ :** శింగనమల మండల పరిధిలోని నాగులగుడ్డం గ్రామం దాసరి వెంకటరమణ 8000 రూపాయలు విరాళం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారు మహోత్సవంగా జరుపుకునే ఉగాది పండుగ సందర్భంగా గురుగుంట్ల గ్రామంలో వెలసిన పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయముకు పెయింటింగ్ ఖర్చుల నిమిత్తం ఎనిమిది వేల రూపాయలు విరాళాలు అందజేస్తున్నట్లు గురుగుంట్ల గ్రామస్తులు తెలిపారు. అలానే గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామాలలో పలు కార్యక్రమాలకు దాసరి వెంకటరమణ చేస్తున్న ఆర్థిక సహాయాల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగభూషణ తిరుపాలు నాగేంద్ర చిన్న పోతలయ్య నారాయణ ఓబుళపతి నాగభూషణ్ నాగేంద్ర వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**ధర్మవరం అర్బన్ మార్చి 12 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులుకార్యకర్తలు గురువారంసంబరాలుచేసుకున్నారు. ముందుగా పాండురంగ స్వామి ఆలయం వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కార్యాలయం వద్ద వైయస్సార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. పేదల అభ్యున్నతి కోసం పార్టీ ఆవిర్భవించినదని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, చాంద్ బాషా, బాలిరెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, పురుషోత్తం రెడ్డి, గరడంపల్లి రామయ్య, కత్తే పెద్దన్న, తిరుమలయ్య, రమేష్,చౌడప్ప, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం విడుదలకు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు అగ్రహారంనకు రాక

### అమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్



**అమరాపురం, మార్చి 12,మనంన్యూస్:** నేడు పీఎం కిసాన్ నిధులు, అన్నదాత సుఖీభవ నిధులు విడుదలకు అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన అగ్రహారం గ్రామానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వస్తున్నట్లు అమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతు కేంద్రప్రభుత్వం పీఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధులు విడుదల కు ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభిస్తారన్నారు.నేడు శుక్రవారం మధ్యాహ్నం 3-30 గంటలకు ఎమ్మెల్యే చేతులు మీదుగా నిధులు విడుదల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఏఓ మంజునాథ్ కోరారు.

## 21న బండమీదపల్లిలో గజ్జల పూజ

**రాప్తాడు,మార్చి12,మనంన్యూస్:** రాప్తాడు మండలం బండమీద పల్లిలో ఉగాది పండుగ సందర్భంగా ఈ నెల 21న గజ్జల పూజ,22 న పంచరత్నాలు బయలు నాటకం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గురువారం ఉదయం రాప్తాడు పోలీస్ స్టేషన్ లో అనుమతి కోసం వినతిపత్రం అందించారు. పోలీసు అధికారులు హాజరై కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు పర్యవేక్షించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దగ్గుపాటి శ్రీనివాసులు, వెంకట రాముడు,పకీరప్ప, సాయినాథ్ రెడ్డి, చంద్రప్ప, కదిరప్ప ఈశ్వరయ్య, రాము, నాగరాజు, నల్లప్ప, చిన్న రాయుడు పాల్గొన్నారు.



# మండల రూపురేఖల్ని మార్చేసిన ఘనత పయ్యావుల సోదరులే



**బెలుగుప్ప మార్చి 12 మనంన్యూస్ :** అభివృద్ధి పనులతో మండల మార్చేసిన ఘనత పయ్యావుల సోదరులకు దక్కుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం టిడిపి ప్రభుత్వం మంత్రి పయ్యావుల కేశవ సహకారంతో కోట్లాది రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా బెలుగుప్ప మండల కేంద్రంలో 40 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నసిసిరోడ్లునిర్మాణపు పనులను గురువారం టిడిపిజిల్లానాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య అదేవిధంగామండలనాయకులు వెంకటరామిరెడ్డి, కలేకుర్తి ధనుంజయ రెడ్డి, ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దొడ్ల రుద్రయ్య తదితరులతో కలిసి పూజలు చేసి సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ బెలుగుప్ప చరిత్రలో ఇంతవరకు ఎన్నడూ చూడని విధంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. గ్రామ శివార్లలో పెద్ద వంక బ్రిడ్జికి 4.50 కోట్లతో అదే విధంగా బె లుగుప్ప మండల కేంద్రంలో 3 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మించడానికి నిధులు మంజూరు అయ్యాయని వారు తెలిపారు. వీటితో పాటు ఎస్సీ కాలనీ కి, మరియు శివాలయం వద్ద కోటి రూపాయలతో రోడ్లు వేయడం జరిగిం దని వారు పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో ఉన్నత పాఠశాలలో అంగనవాడి సెంటర్ నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుకోవడానికి ప్రత్యేక పాఠశాలగా నిర్మించడానికి 100 కోట్లు మంజూరు చేయించారని వారు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని బూదుగుమ్మ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 100 కోట్లు రూపాయలుమంజూరుచేశారని వారు పేర్కొన్నారు. త్వరలోనే ఆ పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారని వారు తెలిపారు. దీంతో బెలుగుప్ప నుండఅనంతపురం చేరుకోవడానికి సులభతరంగా ఉంటుందని వారు తెలిపారు. ప్రత్యేకంగా మండల అభివృద్ధి ధ్యేయంగా వారు పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. గత వైసిపి హయాంలో ఒక్క గంప మట్టికూడావేయలేదనివిమర్శించారు. వైఎస్ ఆర్సిపి పార్టీ నాయకులకు పయ్యావుల సోదరులు చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్చుకోలేకుండా ఉన్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా అభివృద్ధిని చూసి ప్రజాభిమానాన్ని పొందాలని వారికిసురకలుఅంటించారు.మండలంలో పయ్యావులసోదరులచొరవతోఈరెండేళ్లలోఎంత అభివృద్ధి చేశామో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశంపార్టీనాయకులుపెద్దతిప్పయ్య, మల్లికార్జునులు సవాల్ విసిరారు. ఈ కార్యక్ర మంలో మంగలిధనంజయ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# నీలకంఠాపురం శ్రీరామరెడ్డి మైలమ్మ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

- క్యాన్సర్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి
- వైద్యాధికారిణి డాక్టర్ భార్గవి



**మడకశిర, మార్చి 12,మనంన్యూస్:** నీలకంఠాపురం శ్రీరామరెడ్డి మైలమ్మ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎచ్‌పి వి వ్యాక్సినేషన్ ను గురువారం ప్రారంభించినట్లు నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ భార్గవి తెలిపారు.సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) నివారణకు ఇచ్చే హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వైద్యాధికారిణి డాక్టర్ భార్గవి సిబ్బందితో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్భార్గవిమాట్లాడుతూ, భవిష్యత్తులో బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ సోకకుండా ఉండాలంటే ఈ వ్యాక్సిన్ ఎంతో కీలకమన్నారు. ప్రస్తుతం 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. వ్యాక్సిన్ వేయ డానికి ముందు బాలికల తల్లిదండ్రుల నుండి తప్పనిసరిగా అనుమతి పత్రాన్ని సేకరిస్తున్నామని ఆమె వివరించారు. ప్రస్తుతం నీలకంఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో





వ్యాక్సిన్ నిల్వలు అందు బాటులో ఉన్నాయన్నారు. అర్హులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు.క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే అడ్డుకోవడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో తల్లిదండ్రులు స్వచ్ఛందంగా పాల్గొని తమ పిల్లలకు టీకాలు వేయించాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోఆసుపత్రిసిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థినులువారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# మడకశిరలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - వైసిపి ఇంచార్జి ఈరలక్కప్ప



**మడకశిర, మార్చి 12,మనంన్యూస్:** నియోజకవర్గం కేంద్రమైన మడకశిరలో వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించినట్లు మడకశిర వైసిపి ఇంచార్జి ఈరలక్కప్ప తెలిపారు .మడకశిర పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లో దివంగత మహానేత, ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సంబరంగా జరుపుకున్న వైయస్సార్ సిపి శ్రేణులు.ఈ సందర్భంగా సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ పార్టీ వ్యవ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధిని కూటమి నాయకులు విస్మరించారన్నారు. కూటమి ప్రభుత్వశీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమానికి ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు వైసీ గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా విభాగాల అధ్యక్షుడు జి. రంగేగౌడ్,ఎంపీపీ కవిత సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి, మండల అధ్యక్షుడు రామిరెడ్డి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నాగరాజు, వైసిపి పట్టణ అధ్యక్షుడు తలారి సతీష్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టిడిపల్లి రంగనాథ్, నియోజకవర్గశీలోని వివిధ కమిటీ అధ్యక్షులు, నాయకులు శేషాద్రి,నరసింహులు, సికిందర్,సుధాకర్, మల్లికార్జున, మాజీ సర్పంచ్ కల్లుమరి శ్రీరాములు, పట్టణ కార్యదర్శి అంజలి, నాయకులు రఘునందన్, ఓంకుమార్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, కో కన్వీనర్ ధను మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, సుధాకర్, చాంద్ భాషా, వెంకటేష్, మరువపల్లి రుద్రప్ప, చంద్రశేఖర్, శేఖర్, లక్ష్మి నారాయణ, చిరంజీవి, బెకరి నాగరాజు, నరసింహులు, రాజశేఖర్,తదితరులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, మండల, పంచాయితీ, గ్రామ నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు.

## నేడు అన్నదాత సుఖీభవ డబ్బులు విడుదల

**గార్లదిన్నె మార్చు 12 మనంన్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అన్నదాత సుఖీభవ - పి యమ్ కిసాన్‌లిపథకం మొదటి సంవత్సరంలో చివరి (మూడవ) విడత నేడు సాయంత్రం 4 గంటలక ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అన్నదాత సుఖీభవ పథకం క్రింద రూపాయిలు 4000/- మరియు పి యమ్ కిసాన్ పథకం క్రింద 2000/- మొత్తం 6000 వేల రూపాయలు ఒక రైతు కుటుంబానికి జమ చేయడం జరుగుతుంది.ఇది వరకే ఒక రైతు కుటుంబానికి 14 వేల రూపాయలు జమ చేయడం జరిగింది. మిగతా 6వేల రూపాయలు ఇప్పుడు జమ చేయడం జరుగుతుంది.గార్లదిన్నె మండల వ్యాప్తంగా మొత్తం రైతులు -8556 అన్నదాత సుఖీభవ -3.42 కోట్లు పి యమ్ కిసాన్.- 1.73 కోట్లుమొత్తం :(5.15కోట్లు) అక్షరాల 5కోట్ల 15 లక్షల రూపాయలుకాబట్టి రైతు సోదరులందరూ మీ యొక్క రైతు సేవా కేంద్రాలలో పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ కోరారు.

# ఘనంగా వైయ్యస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చిలమత్తూరు, మార్చి 12, మనంన్యూస్ :** వైయ్యస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తీ చేసుకున్న సందర్భంగా చిలమత్తూరులో ఆ పార్టీ నాయకులు ఆవిర్భావ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైసీపీ బడుగు బలహీన వర్గాల కోసమే పుట్టిందనీ, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రచార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ రెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆన్సర్అహ్మద్,ఎంపీటీసీలురాఘవేంద్రరెడ్డి, మంజునాథరెడ్డి, సర్పంచ్ జయశంకర్ రెడ్డి, నాయకులు దామోదర రెడ్డి, మద్దిపి లక్ష్మినారా యణ, అశ్వర్థ్ రెడ్డి, రమేష్, రామచంద్రారెడ్డి, సానే రంగారెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, చిన్నప్పయ్య, నాగభూషణరెడ్డి, శంకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, నారాయణ స్వామి, లక్ష్మీపతిరెడ్డి, కులశేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గిరీష్ రెడ్డి, అయూబ్, దివాకరరెడ్డి, మూర్తి, అంజినరెడ్డి,శ్రీనాధ్,శెట్టిపల్లిరవీంద్రారెడ్డి, చౌడిరెడ్డి, శివ, అస్వర్థప్ప, తదితరులు పాల్గొన్నారు



# 'పది' విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**అనంతపురం, మార్చి 12 మనంన్యూస్ :** కంబదూరు మండల పరిధిలోని నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 123 మంది విద్యార్థులకు పూర్వ విద్యార్థిదాసరినారాయణస్వామి (రిటైర్ హెడ్మాస్టర్) తనయుడు, ప్రముఖ వ్యాపారవేత్త దాసరి శివకుమార్ కూ.20 వేలు విలువ చేసే ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్స్, స్కేల్స్‌ను వారి తమ్ముడు సుధాకర్ ద్వారా పంపించి పంపిణీ చేయించారు.శివకుమార్‌తమ్ముడుసుధాకర్ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని సహాయ సహకారాలు మా అన్న శివకుమార్ అందిస్తారని తెలియజేశారు. విద్యార్థులు అందరు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు, మన గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. అనంతరంపరీక్ష సామాగ్రి అందజేసిన శివకుమార్ ను విద్యార్థులు, ఉపాధ్యా యులు, గ్రామ ప్రజలు ఫోన్ చేసి అభినంధించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజశేఖరరెడ్డి, పాఠశాల ఎసఎంసీ వైస్ చైర్మన్ జింక ప్రసాద్, నిహాస్ పురిపై డ్రింకింగ్ వాటర్ సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు మంగళకుంట నాగరాజు, సత్యనారాయణ, నరేష్, లక్ష్మినారాయణ, వెంకటరమణ, వెంకటరెడ్డి, తిప్పేస్వామి, లోకనాథ్, మహేష్, బాలముని, వెంకటలక్ష్మి, నళిని, గోహార్ జాన్, కృష్ణప్రసాద్, శివకుమార్, శ్రీనివాసులు, శివప్ప, శివయ్య, హరి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రసాద్ పై ఆరోపణలు చేయడం నరికాదు

■ పోలీసులు అడ్డుకుంటే.. ఎమ్మెల్యేకు సంబంధం ఏంటి ? ■ వెంటనే విష్ణువర్ధన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి ■ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు




**అనంతపురం, మార్చి 12 మనంన్యూస్ :** కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవంలో తనను రానీయకుండా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అడ్డుకున్నారంటూ బీజేపీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి లేనిపోని ఆరోవణలు చేయడం నరికాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వర్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కదిరి లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్లలో రథోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డిని రానీయకుండా ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ అడ్డుకున్నారని ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేను రాజకీయంగా ఇబ్బందులు పెట్టేలా విష్ణువర్ధన్ రెడ్డి వ్యాఖ్యలున్నాయన్నారు. రథం లాగడానికి ఎవరైనా నేతలు వస్తారు కానీ.. విష్ణువర్ధన్ రెడ్డి రాజకీయ ఉపన్యాసాల కోసమే అన్నట్లుగా ఆయన వైఖరి ఉంటుందన్నారు. బీజేపీ సీనియర్ నేత పార్థసారథి వచ్చారని, ఇంకా నేతలందరినీ పిలవాలంటే సాధ్యం కాదన్నారు. నిజానికి విష్ణువర్ధన్ రెడ్డి రాకూడదని ఎమ్మెల్యే ఆలోచన చేయలేదన్నారు. భద్రత ప్రమాణాల వల్లే పోలీసులు అతన్ని గృహ నిర్బంధం చేశారన్నారు. దాన్ని పట్టుకొని పార్టీల మధ్య విభేదాలు సృష్టించేలా విష్ణువర్ధన్ వాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు.. బీసీ ఎమ్మెల్యేపై దురుద్దేశంతో ఎవరు మాట్లాడిన బిసిలంతా సహించబోరన్నారు. బిసిలకు చెందిన ప్రజాప్రతినిధులు ఏ పార్టీలో ఉన్నప్పటికీ.. బీసీలను అణగదొక్కాలని చూస్తే ఊరుకోమన్నారు. వెంటనే విష్ణువర్ధన్ రెడ్డి ఇలాంటి ఆరోపణలు మానుకుని క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదరి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవ, బీసీ నాయకులు బాలకృష్ణ పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడండి

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**గుడిబండ మార్చి 12 మనం న్యూస్:** గుడిబండ మండలంలోని ప్రతి గ్రామంలోనూ త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆదేశించారు. గురువారం మండలంలోని రాళ్లపల్లి శంకరగల్లు జమ్మలబండ దాసరపల్లి హిరేతుర్పి కరికెర గ్రామాల్లో ఎమ్మెల్యే స్వయాన ద్విచక్ర వాహనంలో ప్రయాణించి గ్రామాల్లోని తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని తాగునీటి సమస్యపైనే ఎమ్మెల్యే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కరికేర గ్రామంలో రెండు తాగునీటి బోరు బావులకు సంబంధించిన మోటార్లు పనిచేయడం లేదని గ్రామస్తులు తెలపడంతో అప్పటికప్పుడు అధికారులు సంప్రదించి తక్షణం కరికెరగా గ్రామానికి రెండు మోటార్ పంప్ సెట్లును మంజూరు చేసే విధంగా అధికారులనుఆదేశించారు.దాచేపల్లి గ్రామంలో తాగునీటి బోరుబావులధీరురావడంలేదనిమహిళలు ఎమ్మెల్యేకు వివరించగా బోరు భావులుతవ్వే విధంగా చర్యలు తీసుకుంటామని సూచించారు. మరియు ఆ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులుకోరారు.అదేవిధంగా హిరే తుర్పి గ్రామానికి బోరు బావులు తవ్వి తాగనీరు సరఫరా చేసే విధంగా అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసమూర్తి, గుడిబండ మండల తెదేపా కన్వీనర్ లక్ష్మీనరసప్ప, తెదేపా మంటలు ఉపాధ్యక్షులు శ్రీనాథ్, గుడిబండ వ్యవసాయ సహకార సంగం అధ్యక్షులు మద్దన కుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, లాయర్ శివకుమార్, జిల్లాల్ లింగాయత్ యూత్ అధ్యక్షుడు దుర్గేష్, ఎంపీటీసీ శశిధర్, దాసరపల్లి వాల్మీకినాగభూషణ,పాండురంగప్ప,నారా యణప్ప, శివన్న ఉంగర చితప్ప, కరికెర తెదేపా నాయకులు రవికుమార్‌తదితర నాయకులు పాల్గొన్నారు.

# 'నవ భారత్' పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజ

### పదవ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు



**అనంతపురం మార్చి 12 మనంన్యూస్ :** అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు ఆజాద్ నగర్‌లో ఉన్న ప్రముఖ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అయిన 'నవ భారత్' పాఠశాలలో గురువారం ఘనంగా సరస్వతీ పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ నిట్టూరు శశి భూషణ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శకంలో పరీక్షలకు సిద్ధమయ్యారని, మీ పట్టుదల, క్రమశిక్షణ తప్పకుండా రాబోవు పబ్లిక్ పరీక్షలలో ఎటువంటి ఒత్తిడి లేకుండా మీరు మంచి మార్కులు సాధిస్తారనే నమ్మకం ఉందని తెలియ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు కృష్ణవేణి మాట్లాడుతూ పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పదవతరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు.



# నేడు అగ్రహారంనకు ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు రాక

### - సింగల్ విండో అధ్యక్షుడు గణేష్





**అమరాపురం, మార్చి 12,మనంన్యూస్:** నేడు శుక్రవారం అగ్రహారంనకు ఎమ్మెల్యే,టిడిపిజిల్లా అధ్యక్షుడు, ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు వస్తున్నారని అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్. గణేష్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు ద్వారా మూడవ విడత నిధులు సందర్బంగా నేడు మండలంలోని అగ్రహారంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని రైతులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలుఅధికసంఖ్యలోపాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా గణేష్‌కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

**చెన్నేకొత్తపల్లి మార్చి 12 మనంన్యూస్ :** మండలంలోని న్యామద్దల గ్రామానికి చెందిన బుసన్న కుమారుడు ఒంటికొండ నరసింహులు (43) గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో ఆ కుటుంబానికి తీరనిలోటు,మృతుడుబుసన్నకు భార్యఇద్దరుకుమారులు ఉన్నారు.



## టీడీపీ కార్యకర్త బొమ్మన్నకు ఆర్థిక సాయం



**అనంతపురం, మార్చి 12 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం మోరేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త, దళిత నాయకుడు బొమ్మన్న కు ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో వెన్నెముక దెబ్బతి నడంతో మంచానికి మాత్రమే పరిమితం అయ్యాడు. విషయం తెలిసుకున్న ఎల్ ఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందల రమేష్ గురువారం బొమ్మన్న స్వగృహానికి వెళ్లి ప్రమాదంలో గాయపడిన బొమ్మన్నను, కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గా దళిత నాయకుడిగా పనిచేస్తూ పేద ప్రజల పక్షాన నిలబడి నియోజకవర్గ స్థాయిలో పోరాటాలు చేశారన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ కూటమి ప్రభుత్వంఅధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశాడన్నారు. నేడు బొమ్మన ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం, నాయకులు, ప్రజాప్రతినిధులు బొమ్మన్న కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీసీకేపార్టీ,యల్ఆర్పిఎఫ్నాయకులు బేరిల రవికుమార్, మహాలింగ, రామాంజి, మోహన్, రాజు కలసి బొమ్మన్న కుటుంబాన్ని పరామర్శించారు.

## రాజీవ్ కాలనీలో ఘనంగా వైయస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అనంతపురం మార్చ్ 12 మనంన్యూస్** : అనంతపురం అర్బన్ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయితీ నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులుఅనంత వెంకటరామిరెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ స్థాపన లక్ష్యాలను స్మరించుకున్నారు. ప్రజా సేవే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి గారు, నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, ఎంపీటీసీ సంధ్య, నాయకులు అంజి, వడ్డే శ్రీరాములు, రహీం, పసునూరి ఓబులేసు,దౌల, కసిరెడ్డి కేశవ్ రెడ్డి, హాజరాభి, లీలమ్మ, రాజేష్, శ్రీనివాసులు, సురేంద్ర, నాగభూషణం, ముస్తఫా, వేణు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సంక్షేమమే వైసీపీ ధ్యేయం

- కూటమి పాలనలో విజృంభిస్తున్న దౌర్జన్యపరులు దుష్ట, చతుష్టయ ప్రభుత్వంపై పోరాటాలు చేద్దాం
- వైసీపీ ఆవిర్భావ వేడుకల్లో సాకే శైలజానాథ్ వెల్లడి





**బుక్కరాయసముద్రం మార్చి12 మనంన్యూస్ :** అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సంక్షేమమే పరమావధిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని వైసీపీ సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త స్పష్టం చేశారు. బుక్కరాయసముద్రంలోని సొసైటీ కార్యాలయ ఆవరణలో గల వైయస్సార్ విగ్రహం దగ్గర పార్టీ 16వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను సాకే శైలజనాథ్ ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అంతకుముందు దివంగత మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ వైఎస్ ఆర్ మరణం తర్వాత ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలు కొనసాగించాలన్న ఆకాంక్షతో పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో వైసీపీ అడుగులు వేసిందని తెలిపారు. ప్రతిపక్ష నేతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వైఎస్ జగన్ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి జనంతో మమేకమై వారి కష్టాలు తెలుసుకున్న వైఎస్ జగన్మోహన్రెడ్డి.. అధికారంలోకి రాగానే ఐదేళ్లలో ప్రజారంజక పాలన అందించారని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా ఎక్కడా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా వైసీపీకి 45 శాతం ఓట్లు వచ్చాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది, వైఎస్ జగన్మోహన్రెడ్డిదని చెప్పారు. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నా కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతున్నామని స్పష్టంచేశారు. ఈక్రమంలో అక్రమ కేసులు పెట్టినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడడం లేదన్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి, వైఎస్ జగన్మోహన్రెడ్డికి అండగా ఉంటుందన్నవారందరికీఅభినందలు తెలియ జేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెడుతున్నారని, దౌర్జన్యపరులువిజృంభిస్తున్నారని విమర్శించారు. సింగనమల వంటి ప్రాంతంలో ప్రజాప్రతినిధుల అవినీతి పెరిగిపోయిందన్నారు. ఎవరి ఆస్తులు ఎప్పుడు లాక్కుంటారోనన్న భయం ప్రజల్లో ఉందన్నారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని..వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్దామన్నారు. దుష్టప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# హెచ్పీవీ బాలికల ఆరోగ్యాన్ని ఎంతో కాపాడుతుంది



### టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు



**చిలమత్తూరు, మార్చి 12, మనంన్యూస్ :** ప్రభుత్వ ఆరోగ్య శాఖ తలపెట్టిన 14 సంవత్సరాలు నిండిన బాలికల గర్భకోశ ముఖద్వార క్యాన్సర్ నివారణకు వ్యాక్సినేషన్ కార్యక్రమం బాలికల ఆరోగ్యాన్ని ఎంతగానో కాపాడుతుందని టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన హెచ్పీవీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల పరిధిలో14సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డనూ గుర్తించిటీకాలుఇవ్వాలనిఆరోగ్యసిబ్బందిని కోరారు. తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తే వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతమ వుతుందని చెప్పారు. వైద్యాధికారి తేజస్విని మాట్లాడుతూ మండల పరిధిలో సిబ్బంది సేకరించిన సమాచారం ప్రకారం 305 పిల్లలు ఈ వ్యాక్సినేషన్ కు అర్హులని, ఈకార్యక్రమం 3 నెలలపాటు ఉంటుందని, తల్లిదండ్రులు తమపిల్లలకు వైద్య సిబ్బందిని సంప్రదించి తప్పక ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్ర, మంజు, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, డాక్టర్ లావణ్య, ఆయుష్ డాక్టర్ రోజా, సీహెచ్ఓ జయచంద్ర కుమార్, ఆరోగ్యసిబ్బంది, బాలికలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెనుకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు స్పోర్ట్స్ మీట్‌లో ప్రథమ స్థానం

**పెనుకొండ మార్చి 12 మనం న్యూస్** : అనంతపురంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో పెనుకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ప్రథమ స్థానాన్ని సాధించినట్లు సీఐ సృజన్ బాబు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో పెనుకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎ. స్లామన్ రాజు 100 మీటర్ల పరుగు పందెం మరియు షటిల్ కాక్ పోటీలలో ప్రథమ స్థానం సాధించారు. అలాగే ఉమెన్ కానిస్టేబుల్ వి. ప్రభావతి 100 మీటర్లు, 200 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెలలో, టెన్నికాయిట్ పోటీలలో మరియు లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన స్టేషన్ సిబ్బందిని సీఐ సృజన్ బాబు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాజశేఖర్, రాముడు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల క్లెయిమ్స్ డిస్పోసల్, ఓటర్ మ్యాపింగ్‌పై సమీక్ష

### గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో డిఆర్ఓ సమావేశం

**అనంతపురం,కలెక్టరేట్ మార్చి 12 మనంన్యూస్ :** ఎన్నికల క్లెయిమ్స్ డిస్పోసల్, ఓటర్ మ్యాపింగ్ తదితర అంశాలపై డి.ఆర్.ఓ మాలోలా సమీక్ష చేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ ఛాంబర్‌లో గురువారం గుర్తింపుపొందిన రాజకీయపార్టీలతో డిఆర్ఓఏ.మాలోల నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాలోలా మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల క్లెయిమ్స్ డిస్పోజల్, ఓటర్ మ్యాపింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్, బెంజిమెన్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు నారాయణ స్వామి ( టిడిపి) ఈశ్వర్ ప్రసాద్, సోమశేఖర్ రెడ్డి (వైఎస్ఆర్సిపి), ఇమామ్ వలి ( ఐ ఎన్ సి), బాల రంగయ్య (సిపిఐ. ఎం), అంజయ్య ( బీఎస్పీ), తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణ భద్రతపై అవగాహన



**ఆత్మకూరు మార్చి 12 మనంన్యూస్:** ప్రయాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై గురువారం మండల కేంద్రం ఆత్మకూరులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనదారులకు అవగాహన కల్పించారు ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి అన్నారు అజాగ్రత్తతో మద్యం మత్తులో అతివేగంతో ప్రయాణం చేస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని సూచించారు మిమ్మలను నమ్ముకుని మీ కుటుంబ సభ్యులు ఉంటారని ప్రభుత్వాన్ని నిబంధనలు పాటించి సురక్షమైన ప్రయాణం చేయాలన్నారు అనంతరం స్థానిక ప్రభుత్వ వసతి గృహం నందు విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు డ్రగ్స్ వాడకం వల్ల జరిగిన నష్టాలు గురించి వివరించారు డ్రగ్స్ కు బానిస కాకూడదని మంచి లక్షణాలతో చదువుకుని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చౌడప్ప పెద్దన్న హరి పాల్గొని అవగాహన కల్పించారు



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన గట్టు రామకృష్ణారెడ్డి

**గార్లదిన్నె మార్చి 12 మనంన్యూస్ :** మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 2003 వ సంవత్సరం నుండి పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ, మాజీ విద్యా కమిటీ ఛైర్మన్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గట్టు రామక్రిష్ణా రెడ్డి ప్రతి ఏడాదీ పదవ తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం రోజున నగదుతో పాటూ బహుమతులు అందజేస్తూ నూతన విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇచ్చే వారు..ఆ ప్రోత్సాహాన్నిఅలాగే కొనసాగిస్తూ ఇప్పుడు ఆయన కుమారులు గట్టు నిరంజన్‌రెడ్డి,గట్టుగోవర్ధనరెడ్డి (లిగట్టు బ్రదర్స్‌లి) వరుసగా ఐదవ సంవత్సరం 2026 వ బ్యాచ్ పదవ తరగతిలోని 60 మంది పిల్లలకు పబ్లిక్ పరీక్షలకు కావలసిన కిట్ (2 బ్లూపెన్స్, 2బ్లాక్‌పెన్స్, 2 స్టిక్ పెన్స్, 2 పెన్సిల్స్, ఏరాజర్, షార్పనర్, స్కేల్, కంపెస్, ప్రొట్రాక్టర్, ఎక్సమినేషన్ పాడ్ , పౌచ్) అందజేసి పిల్లలకు ఆల్‌దిబెస్ట్ చెప్పడం జరిగింది.అలాగే హైస్కూల్ ఉపాధ్యాయ బృందం వారుఅభినందనలతోగట్టు రామక్రిష్ణారెడ్డికి ఆత్మీయ సన్మానంతో సత్కరించడం జరిగింది..ఈకార్యక్రమంలోఉపాధ్యాయబృందం రమేష్ రెడ్డి, మాధవి, అనిత, నరేంద్ర, రాజేష్, బలరాముడు, సునంద, ఇషా,అనిత, మంజుల పాల్గొన్నారు









# మడకశిర పట్టణంలో పట్టపగలే దారుణం

- వృద్ధురాలి నోటిలో బట్ట పెట్టి ముఖానికి ప్లాస్టిక్ టేపు చుట్టి 30 గ్రాములు బంగారు గొలుసు అపహరణ
- ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ క్లూస్ టీమ్

**మడకశిర, మార్చి 12,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో పట్ట పగలే ఓ ఇంటిలోని వృద్ధురాలి పై దాడి చేసి నోటిలో బట్టను పెట్టి, ముఖానికి ప్లాస్టిక్ టేపుచుట్టి 30 గ్రాములు బంగారంను గొలుసును ఎత్తు కెళ్ళిన సంఘటన గురువారం మడకశిర పట్టణంలో చోటు చేసుకుంది. బాధితురాలు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎవరో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు అద్దెకు ఇల్లు కావాలని వచ్చిఘాతుకానికి పాల్ప డినట్లు ఆమె తెలిపింది.బాధితురాలు సుశీలమ్మ వారికీ తాగడానికి నీళ్లు ఇవ్వబోతుండగా వెనుక నుంచి దుండగులు వృద్ధురాలిని పట్టుకుని నోట్లో బట్టను కుక్కి, ముఖానికి ప్లాస్టిక్ చుట్టి తన వద్ద ఉన్న 30 గ్రాములు బంగారంను ఎత్తు కుని పరారైయ్యారని బాధితురాలు తెలిపింది.పట్టణంలో గతంలో ఎన్నడూ లేనివిదంగా పట్టపగలే జరిగిన ఈ ఘటనతో ఆదిరెడ్డిపాలెం గ్రామస్థులు భయం



దోళన పడ్డారు.సమాచారం అందుకున్న అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ లావణ్య క్లూస్ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలు సేకరించారు.స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మడకశిర అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆదిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన సుషీలమ్మ (వయసు సుమారు 70 సంవత్సరాలు), భర్త కిష్టప్ప, తన ఇంట్లో మధ్యాహ్నం సుమారు 1 గంటల నుండి 2 గంటల మధ్య సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె ఇంటికి వచ్చారని, వారు ఇంటి కింద భాగం ఖాళీగా ఉందని, బాడుగకు కావాలని ఆమెతో మాట్లాడారన్నారు అనంతరం తాగడానికి నీళ్లుఇవ్వమని అడిగారనిసుషీలమ్మ నీళ్లు తేవడానికి ఇంట్లోకి వెళ్లిన సమయంలో వారు వెంటనే ఆమె వెనకాలికి వెళ్లి ఆమెను పట్టుకుని, ముఖం చుట్టూ ప్లాస్టిక్ టేప్‌తో చుట్టి, నోటిలో బట్ట పెట్టి ఆమె మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు గొలుసునులాక్కొనిఅక్కడి నుండి పరారయ్యారన్నారు.ఈ ఘటనపై మడకసిర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడిందన్నారు. క్లూస్ టీమ్‌ను సంఘటన స్థలానికి పిలిపించి క్రైమ్ సీన్ వద్ద ఫింగర్ ప్రింట్స్ సేకరించబడినదన్నారు.. నిందితులను గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## ఘనంగా అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ సరస్వతిదేవి పూజ

- 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ పంపిణీ



**అమరాపురం, మార్చి 12,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీ సరస్వతిదేవి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర తెలిపారు. శ్రీ సరస్వతిదేవి చిత్ర పటానికి ప్రత్యేక అలంకరణ చేసి, మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ చేసారు. విద్యార్థులు పూజలో పాల్గొని పబ్లిక్ పరీక్షలో మంచి పరీక్షలు సాధించే దిశగా విద్యా బుద్ధులను ప్రసాదించిన, మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించేందుకు తమను దీవించాలని విద్యార్థులు శ్రీ సరస్వతి మాత ను ప్రార్థించి వేడుకున్నారు. అదే విదంగా త్వరలోనే జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబందించిన హాల్ టికెట్ లను విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ దేవస్థానములు ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ హాజరై పాఠశాల ఆవరణంలో ఉన్న శ్రీ సరస్వతి దేవి విగ్రహంనకు వివిధ అభిషేకములు జరిపించి, ప్రత్యేక అలంకరణ చేసి, మహా మంగళ హారతినిచ్చి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. వి. రమేష్, శ్రీనివాస్ మూర్తి, తదితరులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ అంబికా చొరవతో ధోబి గాట్లకు మహర్దశ

షెడ్డు నిర్మాణం, మరమ్మత్తులకు 10 లక్షల నిధులు మంజూరు చేసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అంతపురం మార్చి 12 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా నార్పల మండలం నార్పల గ్రామానికి చెందిన 200 మంది రజకుల సౌలభ్యానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ 10 లక్షల రూపాయల నిధులను కేటాయించారు. ఈ నిధులతో దోబీగాట్లకు మరమ్మత్తులతో పాటు రజకులకు సౌకర్యంగా ఉండడం కోసం షెడ్డు నిర్మించనున్నారు. నార్పల లో 200 మంది కుటుంబాలు రజకులు కులువృత్తి చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వాళ్లకు దోబీ ఘాటు పనికి రాకుండా పోయినా మరమ్మత్తులు కోసం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ గారి దగ్గరికి రజక కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారా దాదాపు 200 మంది రజకులు అర్జీ ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగానే ఈరోజు నార్పల గ్రామంలో రెండు చోట్ల ఒకచోట షెడ్డు ఒకచోట మరమ్మత్తుల కోసం ఎంపీ గారు 10 లక్షల రూపాయలకు కేటాయించడం జరిగినది. దానికి భూమి పూజచేయడానికి రజకకార్పొరేషన్‌డైరెక్టర్‌ఆధ్వర్యంలో పరమేశ్వరి ఆధ్వర్యంలో వాల్మీకి సంఘం నాయకుడు బి కే ఎస్ దినారాయణ కార్యక్రమంలో భూమి



పూజకార్యక్రమంపాల్గొనడంజరిగినది.ఈసందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణకి 200రజక కుటుంబాలవారుధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నార్పల మండలం గ్రామ రజక సంఘం నాయకుడు నారాయణప్ప, సత్యసాయి జిల్లా రజక చైతన్య సంఘ అధ్యక్షులు సత్యమయ్య, నార్పల రజక సంఘంనాయకులుపాపన్న,పెద్దన్న, బయన్న, లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ, మల్లికార్జున అంజలి శాంతి రజక మహిళా నాయకులు కూడా పాల్గొన్నారు.

# శింగనమలలో మిన్నంటిన వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు

పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి శైలజానాథ్



**సింగనమల మార్చి 12 మనంన్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శింగనమల మండల కేంద్రంలో సంబరాలు ఘనంగా జరిగాయి. స్థానిక వైయస్సార్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి శైలజానాథ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పార్టీ జెండాను ఆవిష్కరించి, వైఎస్సార్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.పార్టీ ఆవిర్భావం సందర్భంగా నేతలు మరియు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమం లోపార్టీ శ్రేణులతో పాటు పాల్గొన్నారుమాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ,,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంది. ఆవిర్భావ దినోత్సవం వేళకార్యకర్తలఉత్సాహం చూస్తుంటే పార్టీ విజయం తథ్యమనిపిస్తోంది."ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్థానిక ప్రజా ప్రతినిధులు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు.



# అహుడ గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి




## అహుడ కార్యదర్శి జి.రామకృష్ణారెడ్డి

**అనంతపురం, మార్చి 12 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో వస్తున్న గ్రీవెన్స్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అహుడ సంస్థ కార్యదర్శి జి.రామకృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం నగరంలోని అహుడ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నారాయణపురం పంచాయతీలో ఎలైట్ అపార్ట్మెంట్ లో పార్కింగ్ స్థలాన్ని షాపింగ్ కాంప్లెక్స్ గా మారుస్తున్నారని, దానిపై తగిన చర్యలు తీసుకోవాలని అర్జీదారులు అర్జీ అందించారు. మార్ట్ గేజ్ పరిశీలన చేయాలన్నారు. ఉప్పరపల్లిలో అనధికార లేఅవుట్ లో భవనం కడుతున్నారని, కక్కలపల్లి ఎల్ఆర్ఎస్ ఓపెన్ సైట్‌ని వెరిఫై చేయాలని, ఎల్ఆర్ఎస్ అప్రూవల్ కావాలని అర్జీలు సమర్పించారు. ఈ అర్జీలనువేగంగాపరిష్కరించాలని అహుడ సెక్రటరీ ఆదేశించారు. పరిగి చుట్టుపక్కల పరిధిలో అనధికార లేఅవుట్లపై ప్రత్యేక డ్రైవ్ లు వేసి తనిఖీలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్, ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపీఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

# నిడగల్లు క్షేత్రంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సేవా సదన్ భవనం నిర్మాణంనకు చర్యలు



**అమరాపురం, మార్చి 12,మనంన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ యోగాలక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ప్రాంగణంలో నూతంగా స్వామి వారి సేవా సదన్ భవనం నిర్మాణం నకు చర్యలు చేపట్టినట్లు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు కె. ప్రసన్న కుమార్, కార్యదర్శులు హరీష్‌బట్టర్, రవిశాస్త్రిలుతెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయప్రాంగణంలోభక్తులకోసం సేవాసదన్‌భవనంనిర్మాణంనకు దేవాలయం కమిటీ సేవాట్రస్ట్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే భవనం నిర్మాణం కోసం గురువారం స్థలంను జేసీబీ ద్వారా శుభ్రం చేయించినట్లు వారు తెలిపారు. కావున నిడగల్లు క్షేత్రంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సేవా సదన్ భవనం నిర్మాణంనకు యావన్మశీది భక్తులు,దాతలుతమవంతుబాధ్యతగా తను మన ధన సహాయ సహకారములు చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.



# నివాసాల నడుమ శుభ్రంగా ఉంచుకోవాలి



**రాప్తాడు,మార్చి 12,మనంన్యూస్:** గ్రామాలలోని ప్రజలందరూ నివాసాల నడుమశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవోవిజయలక్ష్మి, ఉప ఎంపీడీవో అశోక్ బాబుప్రజలకు తెలిపారు. గురువారం రామినేనిపల్లిలో పర్యటించి స్థానికు లకు పారిశుద్ధ్యం,పరిశుభ్రతపైస్థానికులకు అవగా హన కల్పించారు. అధికారు లు మాట్లాడుతూ స్థానికులు నివాసాలనడుమశుభ్రంగాఉంచుకుంటే ఆరోగ్యంగా ఉండేందుకు వీలవుతుందన్నారు. ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు.పంచాయితీ కార్యదర్శి శమంతకమణి తెలుగుదేశం నాయకుడు లక్ష్మన్న, రామలింగయ్య స్థానికులు పాల్గొన్నారు.

# నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు సన్మానం



**రాయదుర్గం మార్చి 12 మనంన్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ కడప జోన్-4 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో పట్టణంలోని ఆర్టీసీ డిపో కు మొట్ట మొదటిసారిగా రాఘవకుమార్ (ఈడి) విచ్చేసిన సందర్బంగా ఏపీ పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి బొకేయి ఇచ్చి దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినట్టు డిపో కార్యదర్శి తిప్పేస్వామితెలిపారు.అనంతరంవారు మాట్లాడుతూ డిపో సమస్యలను, అలాగే డిపో నందు తొలగించిన 6 గంటల బళ్లారి, ఆదోని, ఎమ్మిగనూరు కర్నూల్ సర్వీసులను పునరుద్ధరించాలని, ప్రజల సౌకర్యార్థం మరియు డిపో అభివృద్ధి కొరకు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన ధర్మస్థలం, మంత్రాలయం, కూడ్లిగిసర్వీసులను నడపాలని, బస్టాండ్ ఆవరణం నందు గ్యారేజ్‌నందునూతన మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, బళ్లారి ఉరవకొండ, అనంతపురం రూట్ల నందు కొత్త పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను తెప్పించాలని, బస్టాండ్ ఆవరణం మరియు గ్యారేజ్ నందు సిసి రోడ్లు వేయించాలని, దీర్ఘకాలికంగా అనారోగ్యంతో సెలవులో ఉన్న ఉద్యోగులకు వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ మార్గం చూపాలని, అర్నింగ్ సెక్షన్ నందు ఫర్నిచర్ సౌకర్యం కల్పించాలని, డిపో మేనేజర్ కార్యాలయం నందు కంప్యూటర్స్ ప్రింటర్స్, తదితర సమస్యలను తీర్చాలని ఈడి కి విజ్ఞప్తితో కూడిన వినతిపత్రం అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎస్ నాగరాజు,డిపో కార్యదర్శి హెచ్ తిప్పే స్వామి, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు సతీష్ కుమార్, దూద్ పిరా, ఎస్ఎంకే నాయక్, ప్రసాద్ బాబు, హెచ్ రమేష్, తిమ్మరాజు, చిన్న మల్లప్ప, శర్మాస్, నరసింహులు, మల్లికార్జున, జయప్రకాశ్, వన్నూరు స్వామి, హెచ్ఎం రావు, నఫీజ్, జి ఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ నేడే విడుదల

## వ్యవసాయ శాఖ అధికారి జ్యోతి విజయ్ కుమార్



**ఆత్మకూరు మార్చి 12 మనం న్యూస్ :** అన్నదాత సుఖీభవ మూడో విడత శుక్రవారం అనగా నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు విడుదల చేయ నున్నట్లు మండల వ్యవసాయ అధికారి జ్యోతి విజయ్ కుమార్ గురువారం తెలిపారు 7281 మంది రైతులకు 2కోట్ల 91 లక్షల రూపాయలు 22వ విడత పిఎం కిసాన్ కు సంబంధించి 1-51 కోట్ల నిధులతో కలిపి మొత్తం4-42 కోట్ల నిధులు సాయంత్రం నాలుగు గంటల సమయం కు రైతుల ఖాతాలలోకి జమ చేయనున్నట్లు తెలిపారు మండలంలోని రైతులు తమ గ్రామానికి సంబంధించిన రైతు సేవా కేంద్రం నందు ప్రసారమయ్యే ప్రత్యక్ష కార్యక్రమానికి హాజరై వీక్షించాలని తెలిపారు

## ఘనంగా వైసీపీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం



**బొమ్మనహాల్ మార్చి 12 మనంన్యూస్ :** వైసీపీ పార్టీ నియోజకవర్గం సమన్వ యకర్త మెట్టు గోవింద రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రం, ఉద్దేహాలు గ్రామంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవంను ఆ పార్టీ మండల నాయకులు నిర్వహించారు. ఈ సందర్బంగా వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ పేద, బడుగు బలహీనన వర్గాల ప్రజలకు, రైతులకు అండగా నిలిచిన పార్టీ వైసీపీ అనికొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఎమ్ సి హెచ్ రాజ్ కుమార్ మండల కన్వీనర్ రామాంజనేయులు ప్రజా ప్రతినిధులు ఎంపిటీసీలు సర్పంచులు, వైస్ ఎంపీపీ జడ్పీటీసీ అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు వైఎస్ ఆర్సిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దూడల ప్రదర్శన



**బొమ్మనహాల్ మార్చి 12 మనంన్యూస్ :** రాష్ట్రీయ గోకుల్ మిషన్(ఆర్ జి ఎమ్ ) జిల్లా పశుగణన అభివృద్ధి అసోసియేషన్ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం మండలంలో దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంతానికి చెందిన రైతులు మరియు పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఉత్తమ జాతి దూడలను ప్రదర్శించారు.నిర్వహించిన పోటీల్లో చాకలి నాగప్ప ఆవుకు ఎంబ్రియో ట్రాన్స్‌ప్లాంటేషన్ పద్ధతి ద్వారా పుట్టిన గిర్ జాతి దూడ మొదటి బహుమతిని సాధించింది.రెండవ బహుమతిని ఒంగోలు జాతి దూడ,మూడవ బహుమతిని పుంగనూరు జాతి దూడ సాధించాయి.ఈ సందర్భంగా డాక్టర్ జి. వెంకటేష్ మాట్లాడుతూ (ఈఓ డిఎల్ డిఏ ) మేలుజాతి దూడల పెంపకం కోసం రైతులు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు, సమతుల్య ఆహారం, ఆరోగ్య సంరక్షణ ఆధునికపద్ధతుల గురించైతులకువివరించారు. అదేవిధంగా కనేకల్‌అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్. లక్ష్మీ శైలజ కూడా రైతులకువిలువైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కంబదూరు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రామన్ , శ్రీధర్‌గట్ట పశువైద్యశాల డాక్టర్ మన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన నాగలి రాజు

**డి. హీరేహాళ్ మార్చి 12 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో నూతన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు హాజరై, టీడీపీ నాయకులతో కలిసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు వెనకబడిన గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కంకణం కట్టుకున్నారని కొనియాడారు. ప్రయాణికులు ఎక్కడ ఇబ్బంది పడకుండా, ప్రజలు వారి వీధులలో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా మండలంలోని ఆయా గ్రామాలలో రోడ్లు నిర్మించిన ఘనత కూటమి ప్రభుత్వం కే సాధ్యపడిందని అన్నారు. సంక్షేమంకుటుంబంలోఅర్హులైనప్రతిఒక్కలబ్ధిదారునికి సంక్షేమాలు అందిస్తూ, గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో గ్రామీణ పట్టణాల అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పేస్వామి కాడ సిద్ధ సర్పంచ్ లక్ష్మి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటకకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ స్వాధీనం



**డి. హీరేహాళ్ మార్చి 12 మనంన్యూస్:** అక్రమంగా కర్ణాటక కు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా మండలంలోని ఓబులాపురం గ్రామ శివారు నుండి ఇసుకను తరలిస్తున్న హిర్దేహాలు గ్రామానికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తి ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. సిద్దాపురం తాండకు చెందిన మరొక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకోగా ఆ ట్రాక్టర్‌కు ఎటువంటి రికార్డు లేకపోవడంతో రాయదుర్గం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు అప్పజెప్పినట్లు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి కన్వెన్షన్ జయప్రదం చేయండి

- రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్లను నియమించాలి
- ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్ని కాపాడుకుందాం.!
- విద్యను వ్యాపారం చేసిన పాలకుల నిర్ణయాలకు ప్రతిఘటిద్దాం
- ప్రైవేటీకరణ విధానాలను ప్రశ్నిద్దాం..
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీల కన్వెన్షన్ కరపత్రాలు విడుదల
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి

**శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మార్చి 12 మనం న్యూస్ :**

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మార్చ్ 16 17 తేదీలలో విశాఖపట్నంలో జరిగేరాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాల కన్వెన్షన్, జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి యూనివర్సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కిరణ్ ఉమా మహేష్ మాట్లాడుత నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థను కాషాయీకరణ వైపు నడిపిస్తుందని అన్నారు. విద్యా వ్యవస్థలో శాస్త్రీయ భావనలకు తిలోదకాలు ఇస్తోంది. ఇందులో భాగంగానే నూతన విద్యావిధానం పేరుతో విద్యను పూర్తిగా ప్రభుత్వ రంగం నుంచి దూరం చేసి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో వ్యాపార సరుకుగా మార్చింది. విద్యా సంస్థలన్నీ సర్టిఫికెట్లు అమ్ముకునే కేంద్రాలుగా మారాయి. విద్యను కాషాయికరించి మూడనమ్మకాలకు నిలయంగా మార్చివేస్తోంది. ప్రఖ్యాతి చెందిన వర్సిటీల్లోనే, భూతవైద్యం, జోతిష్యం, వాస్తు వంటి మూడనమ్మకాలే పేజీ కోర్సులుగా ప్రవేశ పెట్టబడుతున్నాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో సులభంగానే అర్ధం చేసుకోవచ్చు. దేశంలోప్రభుత్వ రంగంలో ఎక్కడా నూతన విద్యాసంస్థలు ఏర్పాటు కావడం లేదనే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికేఉన్నకీలకమైనవిద్యాసంస్థలను, యూనివర్సిటీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే జే.ఎన్.యూ వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన వర్సిటీల్లో మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఆయా వర్సిటీల పేరు ప్రతిష్టలను మంటగలుపుతోంది అన్నారు.



దేశ స్వాతంత్ర్య ఉద్యమం మొదలు దేశ సమగ్రతా నిర్మాణంలో నేటి పాలకపక్షమైన బీజేపీ, దాని మత సంస్థ సంఘ్ పరివార్లకు చెందిన ముందుతరం నేతల పాత్ర లేదనే మొత్తం దేశ చరిత్రనే మార్చి వేయాలని చూస్తోంది. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనని తమ ముందు తరం నీచ చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియకుండా చరిత్ర బోధనాంశాలను మార్చి వేస్తున్నది. ఈ క్రమంలోనే పూలే, భగత్ సింగ్, నారాయణ గురు, పెరియార్ వంటి మహనీయులు చరిత్రను పుస్తకాల నుంచి తొలగించి దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ద్రోహం చేసిన సావర్కర్ వంటి వారికి స్థానం కల్పించింది. దేశానికి స్వాతంత్ర్యానికి వెన్నుపోటు పొడిచిన వారి చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హౌస్లో పెట్టింది. దేశ చరిత్ర అంతా ఒక మతానికి చెందినది అనేలా పాఠ్యాంశాలను రూపొందిం స్తోంది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన డార్విన్ సిద్దాంతాన్ని తొలగించింది. విద్యా వ్యవస్థలోకి అసం బద్ధమైన శాస్త్రీయంకానిఅంశాలనుజొప్పించడానికి యూజీసీ, ఎన్సీఈఆర్టీ వంటి ఉన్నత విద్యా వ్యవస్థలను సంస్థలను దుర్వినియోగం చేస్తోంది. ఉన్నత విద్యలో విద్యార్థులకు గతంలో ఇస్తున్న అనేక రకాలైన ఉపకార వేతనాలు, యూజీసీ అందించే వివిధ రకాలైన ఫెలోషిప్లను కూడా రద్దు చేసింది. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి బ్లాక్ గ్రాంట్ల రూపంలో ప్రతి ఏటా ఇవ్వాల్సిన నిధులను పూర్తిగా అటకెక్కిస్తున్నది. కేంద్రంలోని మోదీ ప్రభత్వం వ్యవహరిస్తున్న తీరులోనే ఏపీ ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయి. విద్యా వ్యవస్థను తన ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడు కోవడం పరిపాటిగా మారింది. విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టేలా పథకాలు రూపొందించి విద్యార్థులకు నిజంగా అవసరమైన పథకాలు అమలు చేయడం లేదు. ప్రపంచ బ్యాంకు అప్పుల కోసం, కేంద్రం అండదండలకోసంరాష్ట్రంలో రెండు లక్షలకు పైగా ఖాళీగా ఉనప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం లేదు. రాష్ట్రంలో పాఠశాల మూసివేత నిరంతర ప్రక్రియగా మారింది. ఏపీలోని అన్ని యూనివర్సిటీలు క్షీణదశకు చేరుకున్నాయి. కార్పొరేట్ శక్తుల చేతుల్లో పావులుగా మారాయి. కార్పోరేట్ యాజమాన్యాల మోచేతి నీళ్లు తాగాల్సిన స్థితి ప్రభుత్వ యూనివర్సిటీలకు దాపురి ంచింది. యూనివర్సిటీలకు ఉన్న స్వయంప్రతిపత్తి నీరు గారిపోయింది. రాజకీయ జోక్యం ఎక్కువైంది. పాలక మండళ్ల ఏర్పాటులో రాజకీయ ప్రమేయం పెరిగి పోతున్నది. దీంతో అన్ని యూనివర్సిటీలు పాలక పక్షాలకు చెందిన రాజకీయ కార్యకలాపాల కేంద్రాలుగా నూరిపోతున్నాయి. ఏళ్ల తరబడి వైస్ ఛాన్సలర్ పోస్టుల భర్తీ కావడం లేదు. రాష్ట్రంలో ప్రతి యూనివర్సిటీ 85 శాతం ఆచార్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో చాలా డిపార్ట్మెంట్లు మూత పడుతున్నాయి. కొన్ని డిపార్ట్మె ంట్లలో ఒకరిద్దరు విద్యార్థులు కూడా చేరడం లేదు. అయినా ఖాళీగా ఉన్న 4,500 కు పైగా ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలన్న ద్యాసే ప్రభుత్వానికి లేకుండా పోతున్నది. ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధుల్లో కోతలు పెడుతోంది. పేజీ విద్యార్థులకు స్కాలర్ షిప్లు ఇవ్వడం లేదు. అన్ని యూనివర్సిటీలకు ఒకే కామన్ ఎంట్రన్స్ టెస్టు వలన నర్సిటీల్లో విద్యార్థుల చేరికలు పూర్తిగా తగ్గిపోయాయి. కరోనా అనంతరం డిసెంబరు వరకూ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది. ఇది అకడమిక్ ఇయర్పై పెను ప్రభావాన్ని చూపిస్తుండడంతో విద్యార్థులు యూనివర్సిటీల చదువుపై ఆసక్తిని కోల్పోతున్నారు. ఆచార్యుల పోస్టులు భర్తీ కాకపోవడంతో పరిశోధనా రంగం పూర్తిగా కనుమరుగైపోతున్నది. ఆర్థిక సహకారం అందించే వారు లేక పీహెచ్ డీలు చేసేవారి సంఖ్య తగ్గిపోతున్నది మాట్లాడారు.రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పరిరక్షించుకోవలస్పిన బాధ్యత బుద్ధి జీవులపైనే ఉన్నది. ఈ నేపథ్యంలో విశాఖపట్టణంలో రాష్ట్ర స్థాయి యూనివర్సిటీల కన్వెన్షన్ నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ.ఐ.ఎస్.ఎఫ్) నిర్ణయం తీసుకున్నది. మార్చి 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు నగరంలో జరుగనున్నఈసమావేశాల్లో రాష్ట్రం లోని విశ్వవిద్యాల యాలు, వాటి స్థితిగతులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చలు జరుగుతాయి. విశ్వవిద్యాలయాలనుసామాజికచైతన్యానికి వారధులుగా తీర్చిదిద్దుకునే లక్ష్యంలో జరుగనున్న ఈ సమావేశాల్లో పాల్గొనడానికి దేశ వ్యాప్తంగా పేరెన్నికగన్న వర్సిటీల నుంచి మేధావులు, రాష్ట్రంలోని18యూనివర్సిటీల్లోచదువుతున్న వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులు భాగస్వామ్యమవు తున్నారు. యూనివర్సిటీల కన్వెన్షన్లో జయప్రదం చేయాలని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఎస్కే యూనివర్సిటీ కోశాధికారి రాహుల్ సహాయ కార్యదర్శి మంజు రాఘవ నాయకులు ప్రవీణ్ రామదాసు లింగామయ్య మహేష్ విష్ణు శాంతిరాజ్ జగదీష్ జస్వంత్ పునీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**పుట్లూరు మార్చి 12 మనంన్యూస్ :** వైయస్సార్‌సీపీ 15 పూర్తి చేసుకొని 16వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ఆవిర్భావ వేడుకలు పుట్లూరు మండలంలో నాయకులు కార్యకర్తలతో జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పుట్లూరు మండల అధ్యక్షులు పొన్నపాటి మహేశ్వరరెడ్డి నాయకత్వంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారూ తర్వాత వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసారు అనంతరం భారీ కేక్ కటింగ్ చేసి నాయకులు కార్యకర్తలు జై జగన్ అనే నినాదాలతో ఆనందంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమంలోవైఎస్ఆర్ సీపీ ముఖ్య నాయకులు,అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.



## ప్రజా సంక్షేమమే పరమావధిగా అడుగులు

- వైసీపీ ఆవిర్భావ వేడుకల్లో నార్పల సత్యనారాయణ రెడ్డి
- ఘనంగా వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం



**నార్పల మార్చి 12 మనం న్యూస్:** అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసంక్షేమమే పరమావధిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు నార్పల శివ కళా జ్యోతి ప్రాంగణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ 16వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారువైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను నార్పల సత్యనారాయణ రెడ్డిఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అంతకుముందు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ మరణం తర్వాత ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది వైఎస్ఆర్ ఆశయాలు కొనసాగించాలన్న ఆకాంక్షతో పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో వైసీపీ అడుగులు వేసిందని అదేవిధంగాప్రతిపక్ష నేతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వైఎస్ జగన్ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి జనంతో మమేకమై వారి కష్టాలు తెలుసుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే ఐదేళ్లలో ప్రజారంజక పాలన అందించారని అన్నారు కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా ఎక్కడా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారుగత ఎన్నికల్లో ఓడిపోయినా వైసీపీకి 45 శాతం ఓట్లు వచ్చాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని చెప్పారు. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నా కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అక్రమ కేసులు పెట్టినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడడం లేదన్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటుందన్న వారందరికీ తెలియజేశారుగతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెడుతున్నారని, దౌర్జన్యపరులు విజృంభిస్తున్నారని విమర్శించార వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ,ని 2029, మనమందరం కష్టపడి మరొకసారి ముఖ్యమంత్రి చేసుకోవాలా సింగనమల శాసనసభ్యులుగా డాక్టర్ సాకే శైలజనాథ్ ,ని అఖండ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని తెలియజేశారు ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు,మండల అధ్యక్షులు నాగేశ్వరరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ ఉప సర్పంచ్ గవ్వల శ్రీరాములు తుంపెర పక్కిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి,సాకే రామాంజనేయులు,ఎస్టీసెల్ఆంజనేయులు తలారి బయన్న వెంకట నారాయణ రెడ్డి భయపరెడ్డి, నారాయణరెడ్డికూరగానపల్లి భాస్కర్ రెడ్డి, మద్దలపల్లి ఆనంద్, మనీలా శివయ్య గోపాల్, జయకృష్ణ, తాడి మర్రి కుల్లయ్య స్వామి, గాండ్ల నాగరాజు, గవ్వల ప్రవీణ్ సోహెల్, గవ్వల సాయి కృష్ణ, బాలనాగి బయన్న, రామాంజనేయులు గోపాల్ రెడ్డి అమీర్ భాష, సిద్రాచార్ల శివయ్యవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## జీవవైవిధ్య పంటలపై అవగాహన సదస్సు

డిపిఎం లక్ష్మణ్ నాయక్

**సింగనమల మార్చి 12 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి డివిజన్ సింగనమల మండలం శోధన పల్లి యూనిట్ చిన్న మట్ల గొంది గ్రామంలో బుధవారం జీవవైవిధ్య పంటలపై అవగాహన కల్పించినట్లు డీపీఎం లక్ష్మా నాయక్ ఆదేశాల మేరకు మరియు స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నవీన్ సార్ సూచనలు మేరకు తెలిపారు వారు మాట్లాడుతూ రైతు రాజేంద్రప్రసాద్ పొలంలో 1.5 ఎకరాలలో పీ ఎండిఎస్ 6 రకాల ప్రధాన పంటలు 20 రకాల వైవిధ్య పంటలు విత్తనాలు బీజామృతంతో శుద్ధిచేసి ఘనజీవామృతంతో పాటు విత్తడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ సిబ్బంది యూనిట్ ఇన్చార్జి రైతులు టీఐ సిఆర్‌పిలో తదితరులు పాల్గొనడం జరిగింది





## జగన్ సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- పేదల సంక్షేమానికై ఉద్భవించిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
- మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి

**నల్లచెరువు మార్చి 12 మనం న్యూస్ :**పేదల సంక్షేమానికై ఉద్భవించిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు. గురువారం యువజన శ్రామిక రైతు పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా నల్లచెరువు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మండెం రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గం వైసీపీ పార్టీ సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ అహ్మద్ అధ్యక్షతన స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక రవికుమార్ రెడ్డి నివాసం నుండి బస్టాండ్ కూడలి వరకు పెద్ద ఎత్తున వైయస్సార్ అమరహే జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ శ్రీ మండెం రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ సరిగ్గా 15 సంవత్సరాల కిందట ఇదే రోజున రైతు బాంధవుడు ఆరోగ్యశ్రీ స్ఫూర్తి దాత దివంగత ముఖ్య మంత్రివర్యులు శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.పార్టీ స్థాపించిన మూడేళ్లలో సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా 67 అసెంబ్లీ స్థానాలు 11 పార్లమెంటు స్థానాలు గెలుచుకున్నారన్నారు. అనంతరం ఐదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉంటూ ప్రజల కష్టాలలో అడుగడుగునా నిలుస్తూ అప్పుడున్న అధికార పార్టీని ప్రశ్నిస్తూ ప్రజలలో వినూత్న స్థాయిలో ప్రజాధరణ పొందిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.అనంతరం 2019 సార్వత్రిక ఎన్నికల్లో దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో 22 పార్లమెంటు స్థానాలు 151 అసెంబ్లీ స్థానాలు గెలుచుకొని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాష్ట్ర ప్రజల కోసం నవరత్నాలు పథకం ద్వారా రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఏడాది పొడవునా పథకాల కాలెండర్ రూపొందించి చెప్పిన సమయానికి చెప్పిన విధంగా డిపిటి ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రతి లబ్ధిదారునికి డబ్బులు వారి ఖాతాల్లో జమ చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కరోనా విపత్కర సమయాలలో రాష్ట్రంలో కాకుండా ప్రపంచవ్యాప్తంగా కరోనా విలయతాండవం చూపిస్తున్న నేతృత్వంలో సచివాల వ్యవస్థ ద్వారా గ్రామ వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు.కరోనా వచ్చి రెండున్నర ఏళ్లలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిన ఎక్కడ కూడా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను నిలిపివేయకుండా సంక్షేమ పథకాల కేంద్రంలో క్యాలెండర్ ద్వారా ఏ నెలలో ఏ పథకం వేయాలో అదే నెలలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారన్నారు. తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రూపొందించిన ఆరోగ్యశ్రీని యధావిధిగా తన పాలనలో కొనసాగించి పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశ్రీ ఖర్చు 5 లక్షల నుంచి 25 లక్షల వరకు పొడిగించారు అన్నారు.దురదృష్టవశాత్తు 2024 లో జరిగిన ఎన్నికలలో రాష్ట్ర ప్రజల కోసం చేయాల్సిన సంక్షేమ పథకాలు చేసినా కూడా రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించడం విచారకరమన్నారు. 2029 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు గ్రామస్థాయి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వివిధ అనుబంధ విభాగాలలో కొనసాగుతున్న ముఖ్య నాయకులు అందరూ కలిసికట్టుగా జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కదిరి నియోజకవర్గం వైసీ పార్టీ సమన్వయకర్త పిఎస్ మక్బూల్ అహ్మద్ గెలుపుకు కృషి చేయాలని అలాగే రాష్ట్రంలో ప్రతి ఒక్కరం పార్టీకి వెన్ను దన్ను ఉండి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసి లు రమణారెడ్డి,నరసింహారెడ్డి భాస్కరెడ్డి,మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తవలం నాగభూషణ,రఫీ,అది మూర్తి సర్పంచ్ కృష్టారెడ్డి, హైటెక్ రమణా, యూసుఫ్, మాజీ సర్పంచ్ లు నరసింహా రెడ్డి, రమణా రెడ్డి, అక్బర్,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట రెడ్డి,మైనారిటి నాయకులు నజీర్,బోనాల ఖాదర్ వలి, ఎర్రగుడి ప్రభాకర్, అలీ సాబ్, రాంమోహన్ రెడ్డి,అల్లుగుండు జిలాన్,పెద్దయల్లంపల్లి రాజు,నాగేంద్ర,బావాఖాన్,యూత్ కన్వీనర్ మన్సూర్, గ్రామ కన్వీనర్ లు సుబ్బారెడ్డి, వెంకట రెడ్డి, జేసిబి సూర్య శేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, దొడ్డెప్ప, మంజు నాథ నాయుడు, క్రిష్టప్ప, గణేష్ నాయక్, మధుసూదన్ రెడ్డి, చెవిటి చంద్రశేఖర్ రెడ్డి, పంతుల చెరువు పఠాన్ జానీ,కొత్త పల్లి వీరారెడ్డి,నాయకులు మండల ప్రధాన కార్యదర్శులు ఆదినారాయణ,రామకృష్ణ,సలీం, లక్ష్మీపతి, కృష్టా నాయక్,కడపల రమణా రెడ్డి, ట్రేడ్ యూనియన్ అసెంబ్లీ కన్వీనర్ ఖాదర్ వలి, రైతు కన్వీనర్ సూర్య శేఖర్ రెడ్డి, చిన్నపాల్లోళ్లపల్లి బి సి కన్వీనర్ హరి, స్టూడెంట్ కన్వీనర్ మహేంద్ర నాయక్, ఎస్టీ కన్వీనర్ రామాంజుల నాయక్,యస్సి కన్వీనర్ శ్రీపతి,వాలంటీర్ కన్వీనర్ నరేష్,కల్చర్ కన్వీనర్ రాజు, పబ్లిసిటీ వింగ్ కన్వీనర్ చెన్న మంజునాథ,పంచాయతీ రాజ్ కన్వీనర్ డి జి ఈశ్వర్ రెడ్డి,వాణిజ్య విభాగం కన్వీనర్ కమ్మల వేమయ్య, కమ్మల రామకృష్ణ,ట్రేడ్ యూనియన్ కన్వీనర్ జయచంద్ర రెడ్డి,ముళ్ల భాస్కర్ రెడ్డి, మాందొలి వలి, మున్నా, అన్ను, గ్రామ స్టూడెంట్ కన్వీనర్ షుకూర్, గ్రామ యూత్ కన్వీనర్ దావుద్, ఇస్మాయిల్, వార్డ్ మెంబెర్ అబ్దుల్ రెహమాన్, సీనియర్ నాయకులు బికారి సాబ్,బంకు బాబా, చంద్ర శేఖర్ రెడ్డి మండల కార్యదర్శి చంద్ర మోహన్ రెడ్డి,పులిమివాండ్ల పల్లి చంద్రా రెడ్డి, రాజారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, కేశవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నల్ల చెరువు గ్రామ రైతు కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి,బూత్ కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డి,నడిమిపల్లి లోక్ నాథ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, ఈశ్వరప్ప, బావయ్య, ఉబ్బిచర్ల రఘు నాథ రెడ్డి,మద్దిమడుగు రైతు కన్వీనర్ రమేష్ రెడ్డి,పుల్లా జయచంద్ర రెడ్డి, గోపాల్ రెడ్డి, సహదేవ రెడ్డి,మండల సోసియల్ మీడియా కార్యదర్శి యుగంధర్ రెడ్డి, ఎస్టీ నాయకులు బాలకృష్ణ నాయక్, రమేష్ నాయక్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన వివరాలు...



**ధర్మవరం, అర్బన్ మార్చి 12, మనం న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో విస్తృత పర్యటన నిర్వహించనున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. ఈ పర్యటనలో భాగంగా మార్చి 14 నుండి మార్చి 17 వరకు వివిధ అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలు మరియు సమీక్షా సమావేశాల్లో పాల్గొననున్నారు. మార్చి 14 శనివారం ఉదయం 10:30 గంటలకు ధర్మవరం పట్టణంలో ఏర్పాటు చేసిన బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొం టారు. అనంతరం ఉదయం 11:45 గంటలకు ధర్మవరం రూరల్ పరిధిలో ఏర్పాటు చేసిన బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత మధ్యాహ్నం 3:00 గంటలకు ముదిగుబ్బ పట్టణం లో ఏర్పాటు చేసిన బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. మార్చి 16 సోమవారం ఉదయం 10:00 గంటలకు బత్తలపల్లి మండలం, సంజీవ పురంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించే హ్యూమన్ పాపిల్లోమావైరస్ టీకాల కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11:30 గంటలకు ధర్మవరం పట్టణంలోని టీటీడీ కళ్యాణమండపంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత మధ్యాహ్నం 1:00 గంటకు ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే చివరి మున్సిపల్ కౌన్సిల్ సెషన్ కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరంమధ్యాహ్నం 3:00 గంట లకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఆర్డబ్ల్యూ ఎస్, సత్యసాయి వాటర్ వర్క్స్, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ సంబంధిత అధికారులతో నిర్వ హించే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. మార్చి 17 మంగళవారం ఉదయం 10:30 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఆర్ బి, నేషనల్ హైవేస్, ఏపీట్రాన్స్కో, ఇరిగేషన్ సంబంధిత అధికా రులతో నిర్వహించే సమీక్షసమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం2:00 గంటలకు ధర్మవరంపట్టణంలోనూతనంగానిర్మించనున్నచేనేత క్లస్ట ర్సైట్,ఆయుర్వేద వైద్యకళాశాల స్థలం, సద్భవన్ భ వన్స్థలం,బీసీభవన్స్థలాలను సందర్శించనున్నారు.

### యస్ పి .వి.ఎం డిగ్రీ, శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో

## యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ప్రారంభం

**గోరంట్ల మార్చి 12 మనం న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి జిల్లా శాఖకు అనుబంధంగా యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ను స్థానిక శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్.పి.వి.ఎం డిగ్రీ కళాశాలల్లో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ శ్రీ భక్తవత్సలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క యువకుడు యూత్ రెడ్ క్రాస్లో సభ్యత్వం పొందుతూ సమాజానికి తమ వంతు సేవలను అందించాలని పిలుపునిచ్చారు. యూత్ రెడ్ క్రాస్ యొక్క ఉద్దేశ్యం "వీ సర్వ్ -- మేము సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాం" అనే భావనతో పనిచేయడమని తెలిపారు. యూత్ రెడ్ క్రాస్ యొక్క ముఖ్య లక్ష్యాలు ఆరోగ్య భావం , సేవా భావం , స్నేహ భావం అని వివరించారు. ఈ కళాశాలలో ఏర్పడిన యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ద్వారా భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజానికి తమ వంతు సహాయం చేయడం అలవర్చుకోవాలని సూచించారు. ఇప్పటికే ఈ కళాశాల విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని, ముఖ్యంగా ప్రమాదాల్లో గాయపడిన వారికి, గర్భవతులకు మరియు తలసీమియా బాధితులకు సహాయం చేయడానికి బ్లడ్ సెంటర్లలో రక్తదానం చేస్తున్నారని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, సమాజ సేవలో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యూత్ రెడ్ క్రాస్ సభ్యులుగా నమోదు అయ్యారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు రెడ్ క్రాస్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**కళ్యాణదుర్గం మార్చి 12 మనం న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్యఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడులి పాల్గొన్నారు. గురువారం కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తలారి రంగయ్య, మాదినేని ఉమామహేశ్వర నాయుడు లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వర నాయుడు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజల మన్ననలు పొందిందన్నారు. పార్టీ స్థాపక స్ఫూర్తి అయిన వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాబోయే రోజుల్లో పార్టీ జెండా ఎగరేలా కలిసి పనిచేద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొడగట్ట నారాయణ టౌన్ రూరల్ కన్వీనర్లు సుధీర్ గోల్లసూరి ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు పి అజయ్ మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు బిక్కిహరి నాయకులు దొడగట్ట మురళి చల్ల రమేష్ , శివప్ప గంగన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**గోరంట్ల మార్చి 12 మనం న్యూస్ :** గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలో ని గుమ్మయ్య గారిపల్లి వద్దనున్న వైయస్సార్ సర్కిల్లో వైయస్సార్ విగ్రహం వద్ద మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో నాయకులు, కార్యకర్తలు కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో రైతులు, మహిళలు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ పాఠశాలలో సరస్వతీ పూజ

**గాండ్లపెంట మార్చి 12 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ పాఠశాలలో సరస్వతీ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహాన్ని అలంకరించి విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా హెచ్ఎం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకూ, తల్లిదండ్రులకూ మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

సరస్వతి దేవి జ్ఞానానికి ప్రతీక అని, ఆమె ఆశీస్సులతో విద్యార్థులు విద్యలో రాణించాలని ఆకాక్షించారు. అలాగే విద్యార్థులకు హాల్ టికెట్ కు అందజేశారు. బయాలజి టీచర్ పరిమళ పదవ తరగతి విద్యార్థులకు స్కేలు, పెన్సిల్, పెన్నులు వంటివి అందజేశారు. ఈ కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ బాబాజాన్, సర్పంచ్ సిద్ధారెడ్డి, టీచర్ ముంతాజ్ అలీ, రాజరత్నం, చిన్నపయ్య, పరిమిల, ప్రసన్న లక్ష్మి, నరసింహారెడ్డి, వివేకానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం

**గుత్తి మర్చి 12 ( మనం న్యూస్ ):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం గుంతకల్ నియోజకవర్గ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేంద్ర పార్టీ కార్యాలయం నుండి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని



నిర్వహించారు. గుంతకల్ మాజీ శాసనసభ్యుడు, పార్టీ సమన్వయకర్త వై. వెంకటరామ రెడ్డి సూచనల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు మరియు గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి పార్టీ జెండాను ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ, మండల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మండల నాయకులు, గ్రామ సర్పంచులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 12:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకొని 16 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గురువారం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఆదేశాల మేరకు హిందూపురం నియోజకవర్గ



ఇంచార్జ్ దీపిక ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కటింగ్ చేసే పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వైయస్సార్ పరిగి బస్ స్టాండ్ నందు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధుమతి రెడ్డి , ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ/వార్డు అనుబంధ



విభాగాల నాయకులు, మండల /టౌన్ కన్వీనర్లు,వార్డు/గ్రామ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, వైయస్సార్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు , పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లకు ఘన సత్కారం



**హిందూపురం (మనం న్యూస్) మార్చి 12:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం హిందూపురం మున్సిపాలిటీ లోని కౌన్సిలర్లు 5 సంవత్సరాలు కౌన్సిలర్లుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రలోభాలకు గురి కాకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నిక్కచ్చుగా పనిచేసి ప్రజలకు అండగా ఉంటూ దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు శాలువాలతో సత్కరించి కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధుమతి రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్లు 14 వ వార్డు కౌన్సిలర్ బలరాం రెడ్డి , 26 వ వార్డు కౌన్సిలర్ జబీబుల్లా, 2 వ వార్డు కౌన్సిలర్ రామచంద్ర , 3 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ మహేష్ గౌడ్ , 4 వ వార్డు కౌన్సిలర్ గుడ్డం దాదు , 10 వ వార్డు కౌన్సిలర్ పార్వతీ నాగరాజు , 21 వ వార్డు కౌన్సిలర్ మారుతి రెడ్డి , 24 వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర బాబు , 28 వ వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, 29 వ వార్డు కౌన్సిలర్ రోషన్ అలీ, 30 వ వార్డు కౌన్సిలర్ ఆసిఫ్ , 33 వ వార్డు కౌన్సిలర్ శివ , 35 వ వార్డు కౌన్సిలర్ మద్దెన జయప్ప , 38 వ వార్డు కౌన్సిలర్ రాధమ్మ నరసరెడ్డి తదితర రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ గౌడ్ , రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చంద్ర , రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ కట్ల భాష , అనుబంధ విభాగాల నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 12:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 16 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా హిందూపురం వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జి దీపిక ఆదేశాల మేరకు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం హిందూపురం నియోజవర్గం కిరికెర పంచాయితీ మిట్టమీదపల్లి గ్రామంలో మరియు రామచంద్రపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భవించి 16 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి,పెనుకొండ పరిశీలకురాలు చౌళూరు మధుమతి రెడ్డి కేక్



కటింగ్ చేసి జెండా ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ గంగాధర్, సర్పంచ్ నంజప్ప మాజి సర్పంచ్ రాజు,ఎంటీసీ కృష్ణవేణి నాగరాజు,సడ్లపల్లి తిమ్మారెడ్డి, నారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, సడ్లపల్లి బాబు రెడ్డి,లోకేష్ రెడ్డి,తుమకుంట చంద్ర, తిమ్మారెడ్డి, మల్లురు సుధాకర్ రెడ్డి,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ అందరికీ స్ఫూర్తిని నింపండి

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 12:** స్థానిక శ్రీ విద్యారణ్య ఆవాసమునందు వేద పండితుల చేత గురువారం ఘనంగా శ్రీ సరస్వతీ పూజ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమమునకు సత్యసాయి జిల్లా శ్రీ సరస్వతీ విద్యా మందిరం కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ బాగా చదువుకొని అందరూ ఉన్నత స్థానానికి ఎదగాలని, శ్రీ సరస్వతీ విద్యాలయంనకు మంచి పేరు మంచి పేరు తీసుకుని వచ్చి ఇక్కడ నేర్చుకున్న సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ అందరికీ స్ఫూర్తిని ఇవ్వాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు రాయుటకు దేవాంగం శంకరప్ప పెన్నులు పంపిణీ చేసి పదవ తరగతి యందు 75



శాతముతో ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాసం అధ్యక్షులు గోరంట్ల జయప్రకాష్, కార్యదర్శి రత్నయ్య, జిల్లా కోశాధికారి కరే రమేష్, కమిటీ సభ్యులుబాలాజీ, ఎల్ఐసి నాగరాజు, శ్రీనివాసులు, ప్రధానాచార్యులు ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణం పేదలకు కృత్రిమ పళ్ళు కట్టే విధంగా చర్యలు తీసుకోండి

### - ఉన్న టెక్నీషియన్ మార్చాలి

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 12:** హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి యందు గత రెండు సంవత్సరాలు పైబడి డెంటల్ ల్యాబ్ సంబంధించి సమస్యపైఅనేకసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందిచర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అయినా 2023 మే నెల నుండి నేటి వరకు కృత్రిమ పళ్ళు తయారు చేసి కట్టడం జరగలేదు. అయితే దీనిపై అనేక సందర్భాల్లో జిల్లా కలెక్టర్‌తో మొదలుకొని డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ , కమిషనర్ వరకు ఈ సమస్యపై తెలియజేయడం జరిగింది. అయినా అక్కడ ఇద్దరు డాక్టర్లు ఒక టెక్నీషియన్ ఒక అటెండర్ మొత్తం నెలకు రూ . రెండు లక్షల 50 వేలు వేతనాలు తీసుకొని అక్కడ ఒక పేద వైద్యుడికి కృత్రిమ పళ్ళు కట్టడం జరగలేదు అంటే అధికారులు తమ పనిని ఎంత అధ్వాన స్థితిలో చేస్తున్నారు తెలుస్తుంది. సూపర్డెంట్ కి



ఏ మాత్రం కూడా డెంటల్ పై శ్రద్ధ లేదు. ఇటీవల ఒక పత్రికలో వ్రాయించారు. డెంటల్ వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పళ్ళు కడుతున్నామని చెప్పారు.ఆర్టిఐ అడిగితే ఒక పళ్ళు కూడా కట్టలేదని సమాధానం రాతపూర్వకంగా ఇచ్చింది.ఏది నమ్మాలి.మరి పేదలు పళ్ళు కట్టే ఉచిత వైద్యం ఎలా అందుతుంది. డెంటల్ ల్యాబ్ కు ఇచ్చినటువంటి మిషన్స్ మెటీరియల్ ఇంత ఉండి ఇక్కడ పని జరగలేదంటే కూర్చోబెట్టి ఈ ముగ్గురికి సొంతింటి అల్లుల్లకు వేతనాలు ఇస్తున్నట్లుంది ఇది ఎంతవరకు న్యాయం. ఇప్పటికైనా కమిషనర్ టెక్నీషియన్ మార్చి పని వచ్చే టెక్నీషియన్ వేయాలని కోరుతూ వినత పత్రం ఇవ్వడం జరిగిందని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసులుతో పాటు రాష్ట్ర జె జానకి రాములు కే సుబ్బరాయుడు నరేంద్ర ఆనంద్ నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ కూడలి వద్ద వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం



**గుత్తి, మార్చి 12 (మనం న్యూస్ ):** గుత్తి పట్టణంలోని గాంధీ కూడలి వద్ద ఉన్న వై . స్ . రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద గురువారం గుంతకల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై . వెంకటరామి రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజాహిత ఆశయాలు, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం అనే విలువలను మార్గదర్శకంగా తీసుకుని వై . స్ . జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ సందర్భంగా ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం పార్టీ మరింత బలంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ నాయకులు పార్టీకి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుత్తి పట్టణం మరియు గుత్తి ఆర్ఎస్ ప్రాంతాల్లో మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్సీపీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి, గంగరాజు, మాజీ పట్టణ, మండల కన్వీనర్లు హుస్సేన్ పీరా, గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల స్థాయి పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ వీరాభిమానులు మరియు సోషల్ మీడియా సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**పామిడి మార్చి 12 మనం న్యూస్ :**స్థానిక మండల పరిధిలో వైసిపి పట్టణ అధ్యక్షుడు నాగూర్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లో దివంగత మహానేత, ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సంబరంగా జరుపుకున్న వైయస్సార్ సిపి శ్రేణులు.ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ పార్టీ వ్యవ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధికి కృషి చేశారన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధిని కూటమి నాయకులు విస్మరించారన్నారు. కూటమి ప్రభుత్వశీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమానికి ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, మండల, పంచాయితీ, గ్రామ నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు.

## అన్నదాతలుకు మామిడి పైన అవగాహన సదస్సు

**కుందుర్పి, మార్చి,12, మనం న్యూస్ :** అన్నదాతలుకు మామిడి పంట తోటల పైన అవగాహన కల్పించారు.



నియోజకవర్గ పరిధిలోని కంబదూరు మండల కేంద్రంలో మల్లేశ్వరి స్వామి ఆలయం వద్ద కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మామిడి తోటల రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం డి యం, నరసింహమూర్తి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సే ట్రెస్ కంపెనీ ఇన్ఫోసిస్ వారి సహకారంతో రైతులకు మామిడి మొక్కల పెంపకం పైన హార్టికల్చర్ అధికారి గౌసియా బేగం ముఖ్యఅతిథిగా పాల్గొని, రైతులకు సలహాలు సూచనలు ఇచ్చి అవగాహన కల్పించినారు. తద్వారా రైతులకు ఉచితంగా కత్తెరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, నాగభూషణ, అనువప్ప, రాజశేఖర్, అశోక్, నాగరాజు, గౌతమ్, జావీద్, రైతులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం

**నల్లచెరువు మార్చి 12 మనం న్యూస్ :** మండల పరిధిలోని పరిధిలోని పులిమివాండ్ల పల్లి గ్రామంలో భూగర్భ జలాల నీటిమట్టం తగ్గడంతో గత కొంత కాలంగా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురయ్యాయి.ఈ విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ పంచరత్నమ్మ,గ్రామ సెక్రటరీలు నరేష్ కుమార్, శ్రీనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన అధికారులు గురువారం సమస్యను పరిశీలించి అదనపు కొత్త పైపులు ఏర్పాటు చేయించారు.దీంతో గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కేశవరెడ్డి, చంద్రారెడ్డి, సుధాకర్, బాబురావు, ఎల్లోజిరావు, శంకర్రావు తదితరులు సర్పంచ్ మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.



## అక్షరాంధ్ర కేంద్రాలలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 12:** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అక్షరాంధ్ర లక్ష్యం దిశగా వయోజనుల్లో నిరక్షరాస్యతను తగ్గించి అక్షరస్యతను పెంచేందుకు స్వచ్ఛందముగా వాలంటీర్ టీచర్ ను ఎన్నుకొని రాత్రి పూట బడులు నిర్వహించి ఉన్నారు. కమ్యూనిటీ ఆర్గనైజర్లు, వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీ లకు, ఎడ్యుకేషన్ సెక్రెటరీ లకు మరియు రిసోర్స్ పర్సన్ లకు కేటాయించిన అక్షరాంధ్ర సెంటర్స్ ను సందర్శించి ఫైనల్ పరీక్ష ఈ నెల 15 న వాలంటీర్ తో నిర్వహించేలా అన్ని అక్షరాంధ్ర సెంటర్స్ పరిధిలో ఉన్న అభ్యాసకులకు ఫైనల్ పరీక్ష ను 15 న జరుపుటకు మీ పరిధిలో ఉన్న పరీక్షా కేంద్రము మరియు సమయమును తెలియపరిచి వారిని హాజరు చేయాలి అని తెలియజేయడము అయినది.ఫైనల్ పరీక్ష పూర్తి అయ్యే వరకు సెంటర్స్ ను పర్యవేక్షించాలని క్రింద కనబరచిన కమ్యూనిటీ ఆర్గనైజర్లకు, వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీ లకు, ఎడ్యుకేషన్ సెక్రెటరీ లకు మరియు రిసోర్స్ పర్సన్ లకు ఉత్తర్వులు జారీ చేయడమైనది.ఇందు




వెంట జతపరిచిన లిస్టు ప్రకారం తెలిపిన సిబ్బంది అందరూ కేటాయించిన అక్షరాంధ్ర సెంటర్స్ ను సందర్శించి ఫైనల్ పరీక్ష 15 న తప్పక పర్యవేక్షించి ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెను. అట్లు చేయకుండా ఏదేని అలసత్వం వహించిన యెడల మీ పై శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనదని హిందూపురం కమిషనర్ మల్లికార్జున గురువారం స్పష్టం చేశారు.

## కుందుర్పిలో కంపు కొడుతున్న రహదారి

-దుర్వాసనతో ప్రజలు పరుగులు.
-రహదారి ప్రక్కనే పరిసరాలు దారుణం.
-దారి ప్రక్కనే వ్యర్థ పదార్థాలు చికెన్ కళేబరాలు.
-పట్టించుకొని అధికారులు.
-అపరిశుభ్రతతో ఇబ్బందిపడుతున్న ప్రజలు



**కుందుర్పి, మార్చి 12, మనం న్యూస్ :** కుందుర్పిలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న పరిసరాలు చాలా దారుణంగా నెలకొన్నాయి. ఈ క్రమంలోనే కుందుర్పిలో ఆ రహదారి ప్రక్కన ఛీ. కంపు.. కంపు దుర్వాసనతో ముక్కు మీద వేలు వేసుకొని ప్రజల పరుగులు తీస్తున్నారు. ఈ రహదారి పక్కనే నిర్వాహకులు చికెన్ కళేబరాలు, వ్యర్థాలు, కాఫీ, టీ యూస్ అండ్ త్రో గ్లాసులు, కూల్ డ్రింకులు బాటిల్, ప్లాస్టిక్ గ్లాసులు, వ్యర్థ పదార్థాలును యధేచ్ఛగా పడేస్తున్నారు. తద్వారా పరిసరాల పరిరక్షణకు విఘాతం కలిగిస్తోంది అనడంలో అతిశయోక్తి లేదు.

నిత్యం వందలాది మంది అటు వైపు మండల అభివృద్ధి కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, కుందుర్పి వెలుగు కార్యాలయం, ఆర్ ,బి, కే ,సెంటర్ కు వెళ్లే ప్రజానీకానికి ఈ దుర్వాసన బాధిస్తోందని అందొళన చెందుతున్నారు. కాగా అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవట్లేదని ఆ ప్రాంత ప్రజలు విలేకరుల వద్ద వాపోయారు. చెత్త సంపద తయారీ కేంద్రం దుస్థితి సరిలేక పోవడం బాధాకరంని పౌరులు అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంపద తయారీ కేంద్రం ఉత్సవం విగ్రహం నెలకొంది. గ్రామంలో సేకరించిన చెత్తను గుంతలలో వేసి అగ్గిపెట్టడం లేదా ,గోతితీసి పాతి పెట్టడం జరుగుతుందని తెలిపారు, ఇది పర్యావరణానికి చాలా హానికరమని పౌరుల్లో బహిరంగంగా చర్చించు కుంటున్నారు. చెత్త కేంద్రంలో యాంత్రికరణ సైతం ఉందని, కానీ అది పనిచేయడం లేదు. సర్కారు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఈ చెత్త కేంద్రం నిర్వహణ లోపం గురించి అధికారులు దృష్టి సారించడం లేదని తెలుస్తుంది. ఇకనైన ప్రజలకు సరైన మెరుగైన సేవలు అందించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని సంపద తయారీ కేంద్రాన్ని సంపద సృష్టించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు డిమాండ్ చేశారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పరిసరాల పరిశుభ్రతను పరిరక్షించేలా కాపాడాలని , చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు అభివృద్ధి దిశగా పైనుంచేలా చర్యలు తీసుకోవాలని అవశ్య కథ ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## భాషోత్సవాల్లో నల్లచెరువు విద్యార్థుల ప్రతిభ

**నల్లచెరువు, మార్చి 12 మనం న్యూస్ :** జిల్లా స్థాయిలో నిర్వహించిన భాషోత్సవాలు కార్య క్రమంలో నల్లచెరువు మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటుతూ సత్తా చాటారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గాజేఖా న్పల్లి కి చెందిన 4వ తరగతి విద్యార్థిని హిమ బిందు ప్రాథమిక స్థాయిలో నిర్వహించిన కథారచన మరియు సంస్కృత పద్యాల వల్లింపు పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. అలాగే మండల పరిషత్ ఆదర్శ పాఠశాల నల్లచెరువు కు చెందిన 5వ తరగతి విద్యార్థిని చేతన పాటల పోటీలలో తన గాన ప్రతిభతో మెప్పించి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. విద్యార్థుల విజయంపై మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గాజేఖా న్పల్లి ప్రధానోపాధ్యాయురాలు బి. రాధా, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రప్ప, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధతో మార్గనిర్దేశనం చేయడం ఫలితమని మండల విద్యాధికారులు ఎం. తిరుపాల్ నాయక్, కె. చెన్నకేశవ కుమార్ తెలిపారు. మండలానికి విద్యార్థులు సాధించిన ఈ విజయాలు గర్వకారణమని, విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ఉపాధ్యాయులు,మండల ప్రజలు ఆకాంక్షించారు.




## అనారోగ్యంతో ఉన్న టీడీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మార్చి12మనం న్యూస్ :**-కదిరి రూరల్ మండలం మాజీ కన్వీనర్ చెన్నకేశవులు మోకాలికి ఆపరేషన్ చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న చెన్నకేశవులుని వారి స్వగ్రామం కాళసముద్రం నందు వారి ఇంటికి వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించి ఎమ్మెల్యే కందికుంట పరామర్శించారు.

